C SMRoIC254



నాయని సుబ్బారావు

సౌభద్రుని పరిణయయాత్ర

SYMROLC254

సౌభద్రుని ప్రణయయాత్ర

ರಸತರಂಗಿಣಿ

ಕ್ಷ

సౌభద్రుని ప్రణయయాత్ర

నాయని సుబ్బారావు

రసతరంగిణి

బందరు

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

మొదటి ముద్రణము ౧౦౦౦
ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల: బెజవాడ

రసతరంగిణి

రాజపోషకులు:

చిరంజీవి క్రొత్త వెంకటేశ్వరరావు,
సంగం జాగర్లమూడి, తెనాలితాలూకా

శ్రీ శ్రీ చిఱుమామిళ్ల పార్థసారథిగారు,
ముప్పాళ్ళ, నందిగామతాలూకా

శ్రీ శ్రీ కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు
జమీన్‌దారుగారు, గంపలగూడెం

శ్రీ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు,
దేశోద్ధారక విశ్వదాత

శ్రీ శ్రీ పర్వతనేని రామకృష్ణయ్య చౌదరిగారు,
ఫార్మెన్, గుడివాడ

వత్సలకు

స్వీకరింపుము ప్రణయదేవీ కరాంచ
లముల జారిన తులసీదళమ్ము లివియు
నా హృదయరాగసుధయందు నాని చెడని
దివ్యసౌరభ్యముల్ ప్రసాదించుకొనియె

ప్రణయసంఘర్షణమ్మున రాజి యంత
రమున మండిన భావానలమున పొంగు
నాదు కన్నీటిచుక్కలు సూ, దినాంత
సాంధ్యరాగమ్ములకు జీవశక్తి పంచు

సుప్రసన్నవు కమ్ము ప్రేమప్రభావ
మదియు భావవిపంచికాస్యము నదించు
నమృతనిష్యందిమధురగీతములలోన
నీకు వినిపించెదను కమనీయమూర్తి!

[అనాతవరం]


ఎపుడో

మినుకు మినుకని మిన్నున మెఱయుచుక్క
కాలరాక్షసుఁ డడ్డమ్ము గట్టినట్టి
కాఱుమబ్బుల తెర బాసి కదలివచ్చి
హృదయమ్ముం జొచ్చి యట ప్రకాశించు నెపుడో !

చూడ ముచ్చటయై మనస్సున బ్రియమ్మ్ము
వెల్లిగొలిపెడు చిన్నారిమల్లెపూవు
మండుటెండకు గందిపోకుండ నాదు
చేతిలోనికి వచ్చి వాసించు నెపుడో !

నెమ్మనము తాప మడఁగించు కమ్మతావు
లలముకొనుటలో తనరాక తెలియుచుండ
నుత్తరపుగాలిచలిబాధ కోర్చి మించి
మలయపవనమ్ము నామీఁద మలయు నెపుడో !

సౌభద్రుని



ప్రకృతి కాంతాధరరసమ్ము వడియగట్టి
పోతపోసిన ట్లొప్పు నొప్పుల గులాబి
క్రూరకంటకహతి సొంపు గోలుపోక
కన్నులకు విందొనర్చెడు కాల మెపుడో!

గానమున నేరు వడసిన కన్నెపికము
క్రమ్మ కాకులకన్నుల దుమ్మ జల్లి
యిమ్మయిన నాదుచిత్తచూతమ్మ జేరి
ప్రణయమకరందరస ముట్ట పాడు నెపుడో!

[ఒంగోలు కొండమీద]

తెరచాటు

తెరచాటుబొమ్మవై త
త్తఱమున ననుఁ జూచి తక్కి తా నెదుటఁ బ్రే
మరసమ్మ చింద పఱపిన
చిఱునవ్వు మదీయహృదయసీమఁ గరంచెన్

సతతము నాదునేత్రసిత
సారసయుగ్మము విశ్వమోహనా
ద్భుతభవదీయరూపమధు
పూరితమై యలరారుదాక నే
నతివ మదీయచిత్తఫల
కాంతరమందున నచ్చుగ్రుద్ది న
ట్లతికిన నీదునవ్వు మొగ
మారయుచున్ విరహమ్ము నాగెదన్

ప్రణయ మనోన్యహృదయసంభవము గాగ
సిగ్గుచీరముసుం గేల చిన్న దాన!
సగము వాలిన తెప్పలతగులు బాపి
చిన్ని చూపులు నాయందు జేర్పరాదె!

గోడ చా టయ్యు చెలి నీవు పాడుపాట
వలపు మొలకకు నమృతంపుజెలమ యయ్యె
తలిరుటాకులచాటున దాగనేమి
పికకుహూశ్రుతి వీనులవిందు గాదొ!

మును దోచుక నునుసిగ్గువాక పరిణయం
పుక్కెల్లువక లీనమై
నను విప్పారని కన్నుదమ్ములపసక
రాణించుమో మెత్తి చ
క్కనిరాగమ్మున నీవు పాడగను త్వ
ద్గాంధర్వమాధుర్యసం
జనితానందరసాబ్ధిమగ్నహృదయా
భ్రాతుండనై యుందునే!

కనుల కందకయే నీవు కాంత! లోన
మాటిమాటికి నటు నిటు మసలునపుడు
కరముల వెలుంగు బంగరుగాజు లొరసి
ఘల్లుమని ప్రేయ నాగుండె జల్లుమనును!

[ఒంగోలు]

వత్సలవలపు

చెప్పె నత్తమ్మచేతిలో చేయి వైచి
నీకుమారున కిచ్చెద నాకుమార్తె
ననుచు మును; నాన్న నేఁడు పేరాసఁ దగిలి
తోసిరాజనెఁ జేసిన బాస లన్ని

ఆస యను కత్తికోత సత్యాంకురంబు
ముక్కలై పేరు లేకపోవుటకు నేమి
కాంచఁడేమొ మామనసులఁ గట్టివైచు
ప్రణయబంధమ్ము నఱుకుళ్లు పడుట యకట!

పాలబుగ్గలచిన్నారిప్రాయమందు
నంతికోద్యానవాటి నవ్యక్తమధుర
మైన యనురాగ మూర నన్యోన్యకంత
సీమఁ గీలించితిమి సుమదామములను

హృదయమున నఱలేని కూరిమి సెలంగ
ప్రియుఁ డొసంగిన వలపుల విరిసరమ్ము
చిత్తపేటిక దాచి తే కొత్తకుండ
రాగరసమున దడిపెద బ్రతిదినమ్ము

ఆపర్ణియదివ్యకుసుమమాల్యంబు నేఁడు
నాదుజనకు తృష్ణాపర్ణభంజనుఁడు పఱుపు
వేడిగాడ్పులవలపును వీడి వాడి
మాడిపోవలెనంట తన్మహిమ యేమొ

తండ్రు లందఱు మాయజూదమున నోడి
కాలవశమున నడవులపాలు గాఁగ
బ్రదుకు తెరు వేరుపడని దౌర్భాగ్యుఁ డనుచు
మేనయల్లునిపైఁ గూర్మి మానఁదగునె

ప్రాజ్యసామ్రాజ్యలక్ష్మిఁ జేపట్టువాఁడు
లక్ష్మణకుమారుఁ డను నుబలాటమునకు
పిన్ననాఁటనుండియుఁ బెంపుఁగన్నయనుఁగు
తోడఁబుట్టువందలి ప్రేమ మీడు రాదొ !

సంపదలవార్ధి నన్నుఁ దేలింపనెంచు
నాశయమ్మున సాగు తృష్ణాఖ్యవల్లి
పావనప్రణయైకజీవనముఁ గోరు
నాదుకుత్తుక కురిత్రాడు గాదె తలఁప

ఏమి శాశ్వత మీభూమి ప్రేమ యొకఁడు
దక్క తెలిసియు గగనసౌధములఁ గట్ట
వలెనె కావడికుండల్లు కలిమిలేము
లనెడు వాక్యమ్మ్మాఁ బాటింపఁ డయ్యె నయ్య

భోగభాగ్యమ్మ్మాలకు రాజ్యమునకు నగునె
వలపు మేన త్తెకొడుకుపై నిలుపు టరయ
ప్రేమసౌరభమును బంచిపెట్టు దివ్య
కుసుమ మని తలఁ దాలుపఁగోరి కాక

ప్రత్యూషస్సునఁ గలకలారవము లెసఁగ
జలజబాంధవు నిదురమేల్కొఁలుపుఁ బులుఁగు
లేమి గోరి కావించు నాయిష్టకార్య
మంతరంగాంచితప్రణయమునఁ గాక

ఎచటనుండియొ యీమని నేగుదెంచి
మావిచిగురులతోఁ బాటు భావకిసల
ములును రాగిల్ల గీతమ్మ్మా లొలుకుఁ బికము
కోర్కి యే ముండి? ప్రకృతిపై కూర్మికాక

భీషణాకృతి పిడుగులు విసరుచున్న
చెవులు చిల్లులు వోవ గర్జించుచున్న
కాలమేఘమ్మ్మా నంటియే క్రాలుచుండు
వలపుబలిమిని కాదొకో కలికిమించు

ప్రణయరథమున కేకచక్రమగు మెఱుపు
నైజ మిటు లుండ నమృతనిష్యంది యైన
చందమామను మక్కువ జాలువాఱ
రోహిణీతార కోరి చేరుటకు నేమి ?

చందురునకుఁ గళంకమ్మ సాకుఁ జెప్పి
నల్లమబ్బులయాచ్ఛాదనమ్మఁ జెప్పి
ప్రవిమలానురాగమునకు స్వ్ాస్తిజెప్పి
చుక్క కేమెక్కు మోహాంపుఁజొక్కు గాక

బాల సుకుమార నిఱుపేదవరునిఁ జెట్ట
వట్టి యడవులఁ గష్టాలు పడుటఁ జూచి
కన్నకడు పెట్లు సహాయింపఁగలదు దుఃఖ
వేదన యటంచుఁ దలఁచుఁ బో వెట్టితనము

సౌకుమార్యంపుఁబ్రో యైన ,జాజితీవ
కఠినవృక్షమ్మ బిగియారఁ గౌఁగిలించి
ప్రాకిపోవుచుఁ దనదుసంబరముఁ దెలుపు
పువ్వునవ్వుల దినదినమ్మును వెడల్చి

అంటినం గందు తీఁగెల నవనిజముల
కంటఁగట్టెడు పని సేయునప్రొదుగూడ
ప్రకృతికనుల నానందబాష్పములె గాని
వేడికన్నీరు విడుచు లేనాఁడు గనము

అమ్మాయును నాన్న యరచేతులందుఁ దాల్చి
వెన్నముద్దవిధాన సన్ బెంచిరంట
ప్రేమబలమున నిప్పుడీ వెన్నముద్ద
కష్టముల వహ్నిఁ గ్రాగుట కిష్టపడియె

వహ్నిఁ గ్రాగక కమ్మని వాసనలకు
పుట్టిని ల్లగు నేయి కాఁబోదు వెన్న
ఆపదలపేరు విన్న భయమ్మ్ము సెందు
వనితలపతివ్రతాత్వమ్ము వాసిఁ గనునె

జీవనము బిచ్చమున, నివసించునిల్లు
వల్లకా డింక వేషలావణ్యరేఖ
లరయరా దట్టిశివున కర్ధాంగియైన
చెలివలపుబావిలోఁ తెన్ని నిలువు లొకొ్క

అడవులం బడి యిడుములు గుడువవలసె
ప్రాఁతపేలికనై పథ్యరచన కయ్యె
కాంతుఁ డెడఁబాయఁగనె దమయంతి నేఁడు
నిఖిలజగతిఁ జిరస్మరణీయ గాదె

సత్యవంతుఁ డేడాదికిఁ జచ్చునన్న
బెదర కతనినె మదిఁ గోరి పెండ్లియాడి
ప్రియుఁడు చావనీ చావదు ప్రేమ యనుచు
విశ్వమునఁ జాటిపోయె సావిత్రి యొకతె

ఆకసమెన్నెక్కి స్వర్గమున్నె సరయనేర్చు
నరకమున సంతసంపుబండి నడుపనేర్చు
లోక మంతయుఁ దానయై ప్రాకనేర్చు
నిజము ప్రేమకంచెను వాంఛనీయ మెద్ది

చంద్రసూర్యులు తారకాసముదయమ్మున్నె
పుడమియును నాకమును తక్కుభువనములును
ప్రేమసూత్రమ్మునం గ్రుచ్చి విశ్వకర్త
గళమునం చాల్చు ముత్యాలుగావె తలఁప

బానయును నేను జతగూడి వనవిహార
రచనఁ బ్రొద్దులు పుచ్చుచు ప్రకృతిగురువు
పాదములు పట్టి నేర్చిన ప్రణయగీత
మాలికల వల్లెవేయక మనుట యెట్లు ?

హృదయపుస్తకమం దదికింపఁబడిన
ప్రేమగీతాలపుటఁ జింపివేయు టెట్లు ?
చినుగువెంబడి పైకెగజిమ్మున్న రక్త
మునఁ గలిసి ప్రాణము ల్లేచిపోవకుండ

చిత్తశుద్ధలకమ్మునందు నచ్చొత్తినట్లు
లఁటియున్న బావయ్య నెయ్యఁపుమాపు
చెఱపి ముక్కుమొగమ్మున్న గుర్తెఱుఁగరాని
వానిఁ జిత్రింపఁ జేతులు వచ్చు నెట్లు ?

పూలదండ కంఠములకు పొందుఁ గూర్ప
ప్రేమపాశ ముల్లమ్మ్మలఁ బెనచినైవ
కరములు కరమ్మ్మలం జేర్చి కలికి వాలుఁ
జూపుల నివాళు లొసఁగితి సుందరునకు

వరున కుపహారముగ నిడ్డ వలపుజూపు
పరునివదనమ్మ్మపై నెట్లు ప్రాకఁగలదు
అతులచింతాభరమ్మ్మనఁ జితుకుఁగనుల
నెట్టినెత్తుటిబాష్పమ్మ్మ లెగయకున్నె

[వంగోలు]

ప్ర ణ య యా హ్వా న ము

తేట నీరున్నకొలఁకున నీటు దేరి
సారసము సౌరభము వెదఁజల్లు కరణి
ప్రేమరసపూరితమ్మైన నామనమున
నీవలపుఁ గమ్మతావులు నింపరావె!

తీగెయందుఁ గులుకు తెలిమల్లెపూవ! నీ
కవని రాలిపోవు నంతయేల
నెత్తిమీదఁ దాల్చు నీప్రియుఁ డున్నాఁడు
గాలితేజి నెక్కి కదలిరమ్మ!

పైదలి! ప్రావృడంబుధరపంక్తులు నింగి జనించినంత శం
పాదరహాసదీధితులు పైకొనుచున్నవి నామనంబు ప్రే
మోదయరవ్యమై వెలయుచున్నను నీతనుకాంతి విభ్రమ
శ్రీ దయివాఱ క్రొమ్మెఱుఁగు చెన్నున తళ్కు మనంగ రావుగా!

సాంధ్యరాగమ్మున పశ్చిమాశాముఖమున
పర్వి యెట్టినిత్రోవ లేర్పఱచెఁ బుడమి
క్రమ్మ్నకొను చీకటులఁ బాదకాంతు లడప
చంద్రబింబాస్య! తన్మార్గసరణి వత్తె?

ముడుచుకొనియున్న హృదయంపు మొగ్గ విరియ
వలపుఁ దేనియ యిడె జాఱువాఱుచుండె
అమరగానమ్మ్న వర్షించు భ్రమరకాంత!
పూవులోపల నివసింప రా వదేమి?

ఆకసమ్మ్నను పందిరి నల్లుకొనిన
నిగ్గువెన్నెలలత లెల్ల నేడు పూచె
తారకాపుష్పములు తళ త్తళలఁ బఱపి
హృదయముఁ గరంచుచున్న విందీవరాక్షి!

మనము చకోరదంపతులమై తెలివెన్నెల తీవెగుంపులో
చని చసి తారకాకుసుమసౌరభవాహినిఁ దోగి కోసి తె
చ్చినవిరుల్ సరమ్మ్నలు రచించి పరస్పరరాగముద్రగా
ప్రణయిని! రెండు మేనులకు బంధమువై చెద మేగుదెంచెదే?

ఇరుగెలంకులఁ జేయూత లీయ మెఱపుఁ
గన్నియలు, చల్లగాలి మార్గమ్మ్నఁ జూప
ధరకు డిగవచ్చె నీకునై తిరుగులాడు
తూసిగ మనమ్మ్న చల్లగా, వానచినుక!

2019



20(b)

నీకు హారతి యీయఁ గాంక్షించి నాదు
స్వాంత మను పల్లెరమ్మున వలపుఁగప్పు
రమ్మ వెలిగించి చూతు మార్గమ్మువంక
ననునిమేషమ్మ నీరాక కమృతమూర్తి !

ఎప్పు డేదారిఁ జనుదెంతో యిచటి కంచు
నరయుచుందుఁ గవాటమ్మ లన్ని దెఱచి
వెనుకపాటుగ వచ్చి నా కన్నులు మూసి
చెప్పుకొమ్మని చిఱునవ్వు చిలుకఁగలవె

[వంగోలు]

నిద్రాభంగము

పండువెన్నెల వెల్లువల్ పైకొనంగ
మింటిచుక్కలు మిలమిల మెఱయుచుండ
పండుకొని నిన్ను దలపోయుచుండునప్పు
డప్రయత్నమ్ముగా కూర్కినట్టివేళ
సుందరీ! తావకీనముఖేందుబింబ
మస్మదీయమనోగగనాంగణమున
వలపుసుధలోని తేటలు చిలికి చిలికి
పెట్టు జిఱునవ్వు వెన్నెలపేరి ప్రుగ్గు
ప్రణయినీ! స్వప్నవారిధిపైని లేచు
నీ వియోగకథావీచికావిలోల
పంక్తు లావలిదరినుండి వచ్చివచ్చి
ప్రేయసీ! యనురాగహాలికునిచేత

చక్కగా చున్నఁబడిన నా స్వాంతభూమి
నీ వలపువాన చినుకులు త్రావి త్రావి
అవ్యయావ్యక్తభావసస్యమ్ము లీను
మోహినీ! నఖరోచులు ముంచుకొనఁగ
ప్రేమమారుతస్పర్శఁ గంపించునాదు
చిన్నితలఁపుఁదీగెల సరిజేసి చేసి
హృదయవీణకుఁ జైతన్య మిత్తు వీవు
బాల ! నీ చెక్కుగుంటల పరిణయరసము
సగము విరిసిన పెదవులసందు నగవు
రెండు జతగూడి డెందమ్ముగుండ నుబికి
పొరలి నా కనుఱెప్పల మూత లొత్తు

[వంగోలు

[పణయయాత్ర

మా ర్పు

ప్రకృతినిరుపమరూపలావణ్యమధుర
మధురసాస్వాదహర్ష సామ్రాజ్య మేమొ
అనుభవ మ్మేర్పడని చిన్నతనము నందు
కోకిలయుఁ గాకియే యనుకొంటి నేను

స్వాంతమున సంకుచితములౌ నాశయములు
రాగవివశతఁ దీగెలు సాగి సాగి
యల్లువెట్టని ముగుదప్రాయమ్మునందు
కోకిల కృతఘ్నురా లనుకొంటి నేమొ

మన సనెడు మూవిమోక జవ్వనఁపుసిరుల
నలరు ప్రణయవసంతోదయమ్మ ముందు
వెక్కిరించుటయే పని పికముపాట
నది విశుష్కద్గళంబుతో నడఁగుదనుక

* * * *

ప్రకృతి హృదయావగాహఁపుఁ బత్రయుతము
లగుచుఁ దలఁపుఁగొమ్మలు సాగు నదనునంద
మృదుకరమ్మ్మల లాలించె హృదయనవర
సాలపోతమ్మ్మఁ బ్రణయవసంతలక్ష్మి

ఒక్కనా డెచ్చటనో దాగియున్న పికము
చిలుకరించెను తేనియ లొలుకు పాట
కలనినాదామృత మ్మ్మాని పులకరించి
చిత్త మను మావిగున్న కొంజిగురు వెట్టె

* * * *

పరభృతమ ! త్వద్గళోదితపంచమస్వ
నాంచితావ్యక్తమాధుర్య మాను నాస
చెవులు నిక్కించి వనవాటిఁ జేరి చేరి
మఱచితిని గదె! బుతువుల మందలింపు

చిత్తమోహన మైన నీ చెలువ మరసి
విరహవార్ధికి వంతెనవేయు నాస
తరువు తరువునఁ గను లుంచి తిరిగి తిరిగి
మఱచితిని గదె! బుతువుల మందలింపు

నిదురలో నాదు హృదయవీణియను మాఱు
పలుకు నీదు కుహూకలస్వనము వినుచు
నులికిపడి లేచి కన్నులు నులుముకొనుచు
నేది నా పిక మంచు నట్టిట్టుఁ జూతు

శారదతమస్వినీకాంత చందర్రిదర్శ
నమున నుప్పొంగి తెలినిండు నవ్వు వెల్లి
గొలుపు నీ మనోహరసృష్టివిలసనమున
సద్దు మణుఁగుట తగునె వసంతపికమ !

చిన్నతనమున వెక్కిరించిన యదృష్ట
హీనుఁ డని లోనఁ దలపోయ కెగిరివచ్చి
వ్రాలెదే ప్రేమభావకిసాలరమ్య
మైన నా డెంద మను రసాలాగ్రశాఖ

నిద్రా సౌందర్యము

గాఢనిద్రావివశ వైన కలికిమిన్న !
వలపుఁజెలికాడు నీ చెంత నిలిచినాడు
స్వర్గసౌందర్యవర్ణనాపత్రమందు
రెండుపంక్తులు చదివి తరించు కోర్కె-

నా యొనర్చిన గడుసుఁదనంపుఁ గార్య
మతివ ! నీ స్వప్నలోకమం దవతరింప
సిగ్గు చెరలాడెఁ గాబోలు చిత్తవీథి
కాక మేన గగుర్పాటు గలుగ నేల!

స్వప్నముఖమునఁ దెలియంగఁబడిన నాదు
ప్రేమభంగుల కుపహార మేమి గలదు
చిత్త మనెడి చిమ్మన గ్రోవి చిమ్మ రాగ
సిద్ధరససిక్తమౌ మోవిచిగురు గాక

తలిరుటాకులచాటునఁ గులుకు మొల్ల
మొగ్గ చిలికెడు తెలికాంతినిగ్గుకరణి
విరిసి విరియని పెదవులవెనుకఁ జేరి
మొలకచిఱునవ్వు దాగిలిమూత లాడు

పరిమళోచ్ఛ్వాసనిశ్శ్వాసపవనమునకు
కడలితరగవిధాన నిల్కడగ లేచి
పడుచు సొగయించు నీ యురోవర్తనమ్మ్ము
ప్రణయజలధి వీ వనుచుఁ జెప్పకయ చెప్పు

ప్రణయమకరందపానోత్సవమునఁ దగిలి
వలపుఁబొప్పొడి మెయినిండ నలదునాదు
భావషట్పదమును పట్టువఱచుకొనియె
మొగిడిన త్వదీయనేత్రాబ్జపుష్పయుగళి

తరుణి! తావకవదనసుధాకరుండు
తనదు మూలధన మిమ్మంత దాచి తెక్క
తలుపు లుంచిన ప్రేమామృతంపుఁ జెలమ
లనఁగ మొగిడిన నీ కన్ను లమరె నిప్పుడు

ఇంతి! నీదివ్యనేత్రమ్ము లింత తేఱిచి
మోహనప్రేమపరిమళ గేహ మైన
నీ విలోకనమాల్యవినీలకాంతి
ననుఁ దేల్చెడె జన్మ ధన్యత్వ మొంద

[వంగోలు]

చింత

చిత్తశుద్ధ్యంతరమ్మున జేరవత్తె
ఖచరసౌందర్యవర్షాంబుకణమతల్లి !
విమలకాంతుల ముక్తాఫలముగ మార్చి
మత్ప్రణయహారనాయకమణిగఁ జేతు

చెలగు సంశయాంబుదములు చీలివోవ
మెఱుసెదే నాదు హృన్నభోంతరమునందు
ప్రణయరాహస్యగీతముల్ పాడి పాడి
నిర్మలానందరసము పంచెదను ఫుడమి

కోమలత్వంఫుఁ బస గుల్కు నీ మనోహ
రాంగలావణ్యవీక్షణాప్యాయనమున
నా కనుల్ చల్లవఱచెదే నలిననేత్ర
చిరవియోగవ్యథాలతల్ చిదిమివైతు

మన సెరుగరాని మూగనోమును ముగించి
కపటవై రాగ్యభావమ్ము కడకు నొత్తి
స్వాంతగిరినుండి దుమికింతె వలపు చేఱు
నాదు రాగరసాబ్ధి లీన మొన్మనర్తు

నా యనంతప్రణయజీవనప్రవంతి
కామధువు నీ పున స్తటాకమున నిండి
పట్ట కలుగులు మితిమీఱి పాఱ గనెడు
పుణ్య మొనరించితినో లేదో పూర్వమందు

[వంగోలు]

తల్లికొఱకు

కమ్మతావులు చిలుకు సుమమ్ము లేరి
కట్టినసరమ్ము దల్లికిఁ గాసఁ వెట్టి
తత్కృపాలోకనామృతధారఁ గ్రోల
నిండుభక్తిని మాతృసన్నిధికి నేగి

జననిపాదాబ్జములకు వందన మొనర్చి
కష్టపడి యేర్చికూర్చిన కమ్మపూల
మాల నైకొను మియ్యది చాలదేని
హృదయసుమ మైన నీకు నర్పింతు నంటి

అమృతమయమూర్తి యైన య య్యమ్మ పలుకు
పలుకునను తేటచిఱునగ వొలుకఁ బలికె
ప్రకృతినియమమమ్మ లన్నియుఁ బాడువెట్టి
మూర్ఖుఁడా యెంటి వచ్చితే పూజ సేయ

భూమిఁ బ్రొకెడు సన్ననిచీమ మొదలు
అఖిలలోకాధినాథుపర్యంత మరయ
నాత్మకుసుమవికాసరాహస్య మైన
ప్రేమసౌరభమునఁ గదంబించుఁ జూడు

ప్రణయదివ్యరసార్ద్రతాభాగ్యహీన
శుష్కహృదయోపహారంపు సొం పటుంచు
ప్రేయసీదేహలత కల్లువెట్టలేని
కఱకుఁజేతుల గ్రుచ్చితే విరిసరమ్మ

హృదయసరసులఁ దొలుకాడు ప్రేమరసము
కన్నులను తీరములఁ దరంగముల నెఱప
దంపతులు భక్తి నిచ్చు పూదండ లేరి
కంఠమునఁ దాల్తుఁ గుతుకమ్మ గ్రందుకొనఁగ

తల్లి! మహాప్రసాదమని తత్పదపద్మయుగమ్మ బాష్పభ్రుం
జల్లుల నోలలార్చి నిమున మ్మరమోడ్చితిఁ గన్ను లింతలో
నుల్లము నూఫు నాశయపయోధరఘర్షణమధ్యమందు వి
ద్యుల్లతికామతల్లి వయి తోచితి వొక్కక్షణమ్మ కోమలీ!

ఆత్మఁ దోచిన చిత్రమోహనను నిన్ను
చెంతఁ గను నాసఁ గనువిచ్చి యంతలోన
మాయమైన ని న్వేదుక నుపాయనమ్మ
సంగ్రహించిన పల్లెమ్మ జారవిడిచి

చుక్క లుండెడు లోకానఁ జూచినాఁడ
నరసితిని మిన్ను మున్నేక మైనచోట
కాంచితిని పయోనిధితరంగములవెనుక
డెందమునఁ గాని నిన్ను నే నెందుఁ గాన

అమ్మ కని కౌన్క దెచ్చిన యలగుదండ
పల్లెరమ్మున వసివాళ్లు వాడుచుండె
ప్రణయపీయూషధారాస్రవంతి కవును
శీకరమ్ములఁ దడుప విచ్చేయు వేమొ

దివ్యానురాగసందీపితాలింగన
మ్మునఁ దనూలత ల్లైక్యమును భజింప
విమలభక్తిరసాతివేలసంపత్కాచ
కములైన పులకాంకురములు నిగుడ
మాతృపాదజలేజమకరందమజ్జన
మ్మున శిరస్సులకుఁ బొవనత గలుగ
చరణాగ్రభూమిసాష్టాంగప్రణామక్రి
యాశేషపారవశ్యమున నలరి

నాల్గుచేతులు మోడ్చి పుణ్యాదినమందు
కరుణ మొలయు చల్లని కడకంటిచూపు
లందు నాట్యమ్మ సల్పు నవ్యాజమైన
అమ్మసదనుగ్రహముఁ గోరవా లతాంగి!

[పంగోలు]

స్వప్న ప్రణయము

చిగురుపెదవుల రాగంపుజిగి నడంచి
వెడలు తెలిపూవునవ్వులు వెల్లివిరియ
నాకుసొమ్మ్మల పచ్చనియందమునకు
సంతసించు వసంతవృక్షములక్రింద

పూపప్రాయంపుఁ జిగురాకుబోండ్లు కొంద
ఱాడుకొనుచుండి రానంద మాస్యజలజ
ములకుఁ దీయని తేనెవై పొలుపుమీఱ
చేరియుండెను నా ముద్దచెల్లె లందు

ప్రాణమున్నన మెఱిసిన కలికిమించు
ప్రణయవల్లిక బూచిన భవ్యసుమము
హృదయమును దొంగిలించిన యింపులాడి
వెలసె వసలక్ష్మివోలె నెచ్చెలులమధ్య

పెరటితోటలో వృక్షసుందరుని నంట
పెనచుకొనిన లతాతన్వి తనదుకొప్పు
నందు ముడిచిన పూగుత్తియందు వలపు
జిలుకు విరి యన సతి యొప్పెఁ జెలులమధ్య:

మొయిలుచాటున ననురాగముగ్ధలైన
చుక్కకన్నెల లాలించు సోముఁ డపుడు
లలనల విలాసకేళీకలాపగతుల
నెలమి నీక్షింపఁ దెర నింత తొలఁగఁబ్రోసె

అనవరతము ప్రియాప్రణయాస్యబింబ
మరయ గుటకలు మ్రింగుచు దిరుగు నేను
పెరటిపంచకు ప్రవేలాడ వేసినట్టి
చూపు తెరవెనక నిలుచుండి చూచుచుంటి

కన్నె గేదంగిరేకుల కన్నలైన
నిగ్గుచెక్కిళ్ళ చిఱునవ్వు నృత్య మాడ
నాటవెట్టుచు చెలుల వెన్నాడుకాంత
నా మనోరంగమున ప్రేమనాట్య మాడె

ఆటయందలి తమక మిట్లమరె ననఁగ
చెమటబిందులు మోమునై చిందులాడ
ముత్తెములవాన యన నొప్పు ముద్దరాలు
స్వాంతపేటికి మోహనప్రతిమ యయ్యె

అనిలసంచాలితమ్మైన యబ్జసరసి
తరఁగ లొకొక్కటిగ దరి దాకునట్లు
తడికసందులనుండి కాంతావిలాస
దీధితులు వచ్చి యడఁగె నా దృక్కులందు

అంతరంగపకోరాశియందు నిశ్చ
లముగ నుండిన ప్రేమరసమునఁ దృటిని
మోహఁపుందరఁగల నాట్యమ్ము సృజించు
మెలఁత సురుచిరముఖచంద్రవిలసనమ్ము

ప్రణయరసార్ద్రమంజులము భావము లోచనవీథి నిండి వీ
క్షణసుమమాలలల్ పొలఁతి కాయమునందు లగింపఁజేసి న
న్ననిమిషుఁ జేయ జన్మ చరితార్థముగా మదిలోనికోరికల్
కొనలు నిగుడ్చుచుండఁ గనుఁగొంటిని జా మొక లిప్తయె చనన్

పొడము సారవశ్యమ్మైన వెడలు మోద
బాష్పకణములు చూపులఁ బ్రతిఫుటింప
నందు చిలవలు పలవలై మందయాన
సొబగు శబలితకాంతుల చూర లిచ్చె

అచట పెల్లైన ప్రకృతిసోయగమునకు స్వ
కీయసౌందర్యమున మెఱుంగిడు లతాంగి
నెంతసేపు గాంచిన నేమి స్వాంతమునకు
తృప్తి యనునది లేదాయె నేమి చెప్ప

తోఁటలోని వృక్షమ్ముల నీటులకును
తీగెచెలుల విముగ్ధానురాగములకు
సృష్టిలావణ్యమాధురీపృష్టి కాత్మ
యగుచు ప్రకృతిదేవతవోలె నతివ యొప్పె

ప్రకృతిదేవతయైన యవ్వన్నెలాడి
ప్రణయదేవిగఁ బాటించివలపుఁదేనె
లొలుకు నయనసుమముల కోములఁపుఁజూపు
లేకు లుపహారములుగ నర్చించినాను

కాని యన్యోన్యలోచనాగ్రముల వెడలు
వాలుమెఱుఁగుఁజూపుల కెదురోఁకలు సంబ
రమ్మ్ర లేకుంట చిత్తసరసున నూరు
ప్రమదరస మది కూలంకషమును కాదు

చంద్రముఖిచూపు వెన్నెలజాలులోన
మెఱసిపోవు తలంపు మున్మ్మరము గాగ
చూపు తెర వీడి చేరితి సుందరాంగి
పాదచిహ్నాంకమైన పావనధరిత్రి

పాలగచ్చు మెఱుంగుల బొవిబొమ్మ
నానుకొని కాంచినాడ రవ్వంత సేపు
తోరమై మించు కేళీకుతూహలమున
బాహ్యావిశ్వమ్ము మఱచిన పద్మముఖుల

లోచనములతో డెందమ్మ నాచిక్కొనిన
తామరసనేత్ర కలికి బిత్తరపుఁజూపు
వెల్లువల దొప్పదోగెను విధము మదిని
తెప్పపాటుకాలమ్మ తర్కించుకొంటి

బావిలో తొంగిచూచెడు పగిదినుండి
అందరును వినునట్లు లుచ్చైఃస్వనమున
చెల్లెలా ! చూతు రమ్మందు చిత్ర మొకటి
అద్భుత మ్మద్భుత మ్మని యఱచినాను

పొసగ వెన్నెలకుప్పలు పోయువారు
చెమ్మచెక్కలు తట్టు రాజీవముఖులు
దాగుకొను నాటయందలి తల్లికూడ
ముద్దుచెల్లెలు మేటియై ముందు నడువ

అందఱును చిత్ర మీక్షించు నాతురమున
తేనెపెరనుండి వెడలెడు తేంట్లకరణి
మేనిక్రొమ్మించు మిసమిసల్ మించ వచ్చి
పొందుగా బావిచుట్టును మూగినారు

చిన్ని ననుసిగ్గు తరఁగలు చెంగలింప
మల్లికాకుంజ మను కట్ట యెల్ల గాగ
నాగిపోయెను మార్గమధ్యమ్మునందు
ప్రణయవాహినియైన శంపాలతాంగి

చ్చెల్లెలింగూర్చి చిత్రవిచిత్రవర్ణ
ముల నొయ్యారమ్ము గులికెడు మూడు నీటి
కోళ్లు వరుసగ నిప్పు డికూ-పవారి
మునిగి తేలెడి నాశ్చర్యమును గొలుపుచు

మునిగి యడుగున కేగిన ఫ్రలుగు లిప్పుడె
తేలి మీ కద్భుతమ్ము సంధించు నిందు
చూడు డని వా రదే దృష్టిఁ జూచుచుండ
సంమ గనుఁగొని చల్లగా జారినాను

పందిరిగుంజ నానుకొని పైకొను సిగ్గున మోము వాంచి నే
లం దన ప్రేల రాయుచు విలాసము ప్రోవయినట్లు లుండె నా
సుందరి కంపమానతనుశ్రోభనకాంతుల కోడి రేకువి
చ్చుం దెలిమల్లెమొగ్గగమి సుంకము వెట్టగ కమ్మవాసనల్

అడ్డమున్న నికుంజమ్ము నవఘళించి
చూఫ్ర తేజీ యెదఁ దరల్చుకొని పోయె
వనిత యంగదేశమున సవారిసేయ
పాదములు నన్ను నటకుఁ జేర్చుకయ మున్నె

అడుగుసవ్వడిలో వినఁబడిన నన్ను
మోము మలిపి వీక్షించెఁగాబోలు తరుణి
అంగమునఁ గందళించు లజ్జాంకురముల
కొమరుఁబ్రాయంపు మిసమిసల్ కొల్లవోయె

అగ్గలఁపుఁ బ్రేమ నొక మఱ్ఱెమొగ్గ కోసి
చెలియ కబరీభరమ్మునఁ జెరివినంత
పలుకు చూపుల రాదగు స్వాగతమ్మె
వెలది ముసిముసినగవులో వెల్లివిరిసె.

అంతట సాహసమ్మె హృదయాంతరమందునఁ జిమ్మెరేగ న
క్కాంత కరమ్మె హస్తములఁ గప్పి వచించితి నిట్లు నవ్వు పూ
బంతుల లీలగా విసరివైచుట చాలునె పల్కఁదేనెఁ బ్రా
వింతువో చూపునైగ నలరింతువో సిగ్గుల పెండ్లికూతురా!

ఈ విమోహాగానలము భరియింపలేక
వచ్చితిని నీదు మంజులవాక్సుధార
సాతిశీతలశీకరవ్రాతమందు
మునుకవై చెడు కాంక్షలు మోసులెత్త

పలుకు బంగారమైన చో ప్రణయరసము
నురువుగట్టెడు నీ మనోహరకటాక్ష
వాహినులలోని చలువలు పంపొనర్చి
యింతి! క్షణకాలమైన లాలింపరాదో

వలపు 'కీ' పూర్తిగా నీయఁబడిన కతన
గుండెగడియార మెట్లు కొట్టుకొనునో చూడు
మనుచుఁ బ్రేయసి హస్తమ్మె నస్మదీయ
వక్షమున గట్టిగా నొత్తి పట్టినాడ

కర్ణమ్మణాళమ్మ్ల కంపించె కంపమాన
వదనరాజీవమున స్వేదమధువు సిందె
కలికికాటుకల్ కారొక్కన్న కన్నుగొనల
చికిలివాల్జూపు మెఱపులు చిక్కువడియె

ఇంతలో నట కిట్టుకు గ్రహించి మరలు
మించుబోడుల హాస్యముల్ మిన్నుముట్టె
కొంచె చిన్నన్న యనుమాట కొంత కొంత
సోదరీవాక్కు వీనులు సోకె నందు

అది మొలక తేట చిఱునగ వగసునో అమృత
మధురలజ్జావిలాససంపదయె దాని
గగురుపాటినమేనఁ జుక్కలు పొడిచెను
చెలుల చప్పట్లు నాకు మేలొక్కులుపు లయ్యె

[వంగోలు]

క్షణము

అపరదిజ్ఞాయికాదరహాస మనఁగ
నభినవాస్ఫుటషణీతుల ననుపదమ్మ్ల
తోచు తొలకరిమెఱుపులో దొంగిచూచి
త్వన్మనోహరరూపలావణ్యరసఁపు
వెల్లువల రోదసిని కాఁతి వేల్లితముగ
చేసెదవు నాదుప్రేమ కాంక్షించికాదొ

యామినీకాంతగళసీమ నందగించు
తారకారత్నహారముల్ వేరురమున
చిక్కువడి మేఘఁపుంజైటచేత నావృ
తమ్మ్లలై చెన్ను మూసిన తరుణమందు
కలికి చిఱునవ్వుతీగెలో కందళించు
వెలుఁగుపూరేకులను నభఃస్థలి విదిల్చి
కొనుచు మెఱసెదు మోహినీ! క్షణము నీదు
ప్రియుఁడు కాఱుచీకటులకు బెదరు ననియొ

విశ్వ మమృతమయ మ్మయి వెలుఁగుచుండ
నమృత రాజ్యమ్మ్మఁ బాలించు చాకసమున
కొలువుదీఱిన నిండు రేవెలుఁగు కిరణ
డోలికలలోన తూగుటుయ్యెల లూగు
చాత్మపాదనఖస్పర్శ నన్నిదిశల
కించిదరుణచిత్రముల రచించె దీవు
కదలు జడనుండి యొక్కటొక్కటిగ రాలు
విరులనెత్తావి గమగమల్ వెల్లివిరియ
కోకిలాకంఠమునఁ బాడుకొనుచు పాట
లేవియో సృష్టిసౌందర్యజీవనదిని
దివ్యగానతరంగపఙ్క్తిని సృజించె
దీ విలాసవిశేషమ్మ్మ నీ వియోగ
భారమున గ్రుంగు నా కుపహార మేమొ

మండువేసంగిఁ బడమటి కొండగాడ్పు
టూదరల రేగుమంటల కుడికి యుడికి
రాతి యట్టులొ వేగించు ప్రకృతితనువు
సేదగొన వేకువఁ చూర్పుసీమనుండి
పయనమై వచ్చు చల్లని పైరుగాలి
యూర్మికలఁ దోచు నీ తావిఁజూర్పుసోకు
వడకు బుట్టించు విరహతాపప్రభూత
కార్శ్యభావప్రదర్శకారిగకములందు
చందికాహాసిప్రాతస్తుషారవారి

పూరమున నోలలాడి ఫుల్లోత్పలముల మెత్తి
వచ్చు శిశిరర్తుశీతలస్పర్శ మాద్రి

నిజముగా నన్నుఁ బ్రేమించు నీరజాక్షి
వేని యీ దొంగదోబూచు లేల నీకు?
ప్రణయబంధమ్మ్మునేఁ గట్టువడెద వేని
మొయిలుచాటుల దాగిలిమూత మూని
నందనమునుండి జారి మందారపుష్ప
దళము తలపైని వ్రాలు చందమ్మ్మ దోప
క్షణమయిన నిల్వరాదో నా సరస నీవు

అంతటను నార్ద్రశోభల నలవరించు
ప్రణయరసమున విచ్చు లావణ్యసుమము
లెడనెడను రాలి కన్నుల కింపు నింప
సిగ్గుగాలికిఁ గదలు నీ చిన్ని మేను
తీవ కాలంబయష్టినై తేజరిలుదు
నో!

దృఢాలింగనాసవాస్వాదమత్త
తనుయుగమ్మ్మ సమ్మోహనోదధివిలోల
వీచికాడోల నూగుచో విరియు నీదు
రదనకోరకనిష్యందమధురమంద
హాసమకరందబిందువు లధరపల్ల
వములఁ బొంయంగ నొత్తుచు వదనసీమ

కుబికి చెక్కు-గుంటల నింకుచున్నయపుడు
ముగ్ధమోహనలావణ్యపూరణోభి
తమ్మ్ల లై యొప్పు నయ్యమృతంపుఁ జెలమ
లందుఁ దీయందనఁపుఁబస లావరింప
ముద్దుకలకండపలుకుల ముంచిముంచి
యెత్తికొందునో!

తనయంద మినుమడింప
చేయు మన కలయికకుఁ బేర్చిన ముదమున
ప్రకృతికుసుమాక్షతలు మనపైని చల్లి
దీవెనలతోడ తన నూత్నదివ్యధామ
మందు రామణీయకతలు చిందు రంగ
మునకు మనల నాహ్వానింప మ్రొల్లపొదల
కోనకోన సెలయేటిపొంగులకుఁ దడిసి
నీడ లారెడు మావిపందిళులక్రింద
చెమ్మగిలు పచ్చసట్టుపచ్చికబయళ్ల
కో నభోమార్గయాత్రికుం డైన వారి
ధరుని నిలువున దోచి యతండు దివిజ
నాథుపంపున నేలపై నాకరచన
దృశ్యముగ నేయఁ గొనుచుఁబోయెడు రసామృ
తమ్మ్ల లై నందినమ్మ్లగ తనివిదీఱ
త్రావి యక్షయయౌవనశ్రీవికాస
వైభవశ్యామల మ్మ్లయి వఱలు కొండ.

నెత్తమునకో స్నిగ్ధతఁ దళుకొత్తు నీదు
చెక్కుటద్దమ్ములకు బ్రతిసేయవచ్చు
చలువవాఁదీవికో మదిఁ జెలఁగు వలపు
నించుకొను తమకమున ఘూర్ణితము గాగ
తీరవనమధ్యమునఁ దేటతీయనీటి
దొనకెలంకున లోనఁ ద్రోద్రోపు లాడు
సిగ్గుకంపించు నాకులఁ జిత్రితముగ
మోము వంచి శోభిలెడు సొంపులగునాబి
కాంత పూమోవిఁ జుంబింపఁ గరముఁ దత్తి
తీలెడు కెరటంపుఁబెదవులఁ జెలువు గులుకు
జలధివేలాతిసుందరసైకతస్థ
లమునకో మఱి దే మంజులప్రదేశ
మునకో నీ స్వాంతవల్లకీప్రణయతంత్రు
లందు రేగు నీరవరాగమైన గాన
మును వినుచుఁ జొక్కి కను లరమోడ్పు నీవు
నీ యవలిమూపుఁ బ్రాకు మదీయవామ
కరము నెదిరించి దానిచే గట్టువడఁగ
నీ యెడమచేయి బిసబంధమో యనంగ
నాదు నడుమును జుట్టిన నీదుసవ్య
కరము నా దక్షిణకరంపుఁగౌగిలింత
సార రాపాడుప్రక్కలఁ బులక లెగయ
శ్యామ! నా యనురాగకావ్యమ్ములోని
వలపుపాటలు స్వాప్నికవర్తనములు

విర్హతాపాగ్ని గ్రాగినవిధను డేట
పఱచుకథలు రహస్సంభవమ్ములైన
ముగచేష్టలు ముద్దులు మూటగట్ట
నీదుచెవిదండ నూదుచు నాదుపెదవు
లంట బులకించు నీ బుగ్గ ననుపదమ్మ్ము
పంతమున దోచు చెమటల సంతు లేని
పూజలను సల్పి పడసినపుణ్యఫలము
కలిమిగా యంచు పొంగు నా గండఫలక
మున దుడిచివై చుచు ముదమ్మ్ము ముంచుకొనగ
దారితీయుదునో !

నిజముగా నన్ను ప్రేమించు నెలత వేని
క్షణమయిన నిల్వ రాదో నాసరస నీవు !

[నెల్లూరు వైల్వ్స్టేషన్ - రాత్రి]

గాలిపటము

ఎగురవైచితి వీవు కా, దెగిరిపోతి
నేనె నా హృదయమ్మ్ము నీ కెఱుకపఱుప
అంతు పొంతును లేని యిమ్యంతరిక్ష
రంగమున నిట్టి దనిచెప్పరాని నాట్య
మాడుచో వీచు సుడిగాలి యలల తాకు
డులకు గిరికీలు కొట్టుచు నిలకు వ్రాలు
నపుడు నిద్దురమంపు వాయంగఁ గదలి
మొయిలు తెరవైన ధవళిమ మోసులెత్త
నట్లు లల్లన విచ్చు వర్షాగమంపు
టుదయలక్ష్మినవాంశుసంపదల గుత్త
గొనిన నీమోము స్మృతిపథమ్మున నటింప
హర్షమున లేతు నాకస మ్మంట మబ్బుల

ప్రళయరుద్రుని కేళికారామ మైన
యీ భయావహశూన్యమం దిట్లు నన్ను
తోలు బొమ్మాట లాడింతు వేల ప్రణయ
సూత్రమును ప్రేళ్లమధ్యఁ జేర్చుకొని యుఱక
లాగి వదలుచు చెరలాట మా! గభీర
వదనమున కేకదీర్చు నవ్యక్తమంద
హాసమున కర్థ మేమి? సఖాగ్రధార
దారమును ద్రెంచు తలఁపు పుట్టదుగదా ర
వంత కొనయాసతోఁ దేలియాడుచున్న
గాలిపటము ఝుంఝూనిలాఘాతమునకుఁ
గొట్టుకొనిపోయి పొదలఁ జిక్కుకొని చినిఁగి.
తునియ లయినంత నీకు వచ్చునది యేమి?

కండెఁ జుట్టుచు దారమ్మ క్రమముగా త్వ
దీయసామీప్యమునకు రావించి నన్ను
నీదు హృదయాంతరమున బంధింపు మంచు
వేడుకొనుచుంట లేదు నీ ప్రేళ్లమధ్య
నలరుదారమ్మునఁ ద్రెంపకు మంతె చాలు

మునుపు నీకన్నఁగవలోనఁ దనివిదీఱ
ననుభవించిన ప్రేమరహస్య మిపుడు
పంచిపెట్టఁగ దారమ్మ ప్రణయసూత్ర
ధారిణీ! శూన్యమున జీవితమ్మునఁ దీర్తు
పదిలముగ దారమును నీవు పట్టుకొమ్మ

[బందరు - బొంబాయి]

సాక్షాత్కారము

దట్టపుస్నిలనీరదాంతరమునందు
దాగుకొనియున్న చంద్రమండలపు రేఖ
చిటికెలో బైకి లేచివచ్చిన విధాన
ప్రణయ మావిర్భవించె నా స్వాంతవీథి

దినదినమ్మును కుంకుమదీప్తి లొలికి
అంతలో మాయ మగు సంజ ఆ దినమ్మె
జల్లుగొలిపెను వలపు నిశాప్రశాంత
గర్భమున వన్నెవన్నె చెంగలువ లీని

ఆ చలత్తారకాశ్రుతియందు గలయు
శ్రావణాంబుదవర్షానురాగగీతి
మాఱుమ్రోయుచు నున్నది మన్మనోవి
పంచికాప్రేమతంత్రులపై సతమ్మె

అమృతమధురమ్మైన వర్షాంబుకణము
లబ్ధివిలయోర్మికల కుపహార మొసఁగి
కలికిమెఱుపులరాగమ్మ క్రమ్మకొనఁగ
ప్రకృతి ఆనందవాహినిపైనిఁ దేలు

నిదురవేళలయందు సన్నిహిత మగుచు
ఆత్మగోచరమే ప్రణయంపుస్వప్న
ముదయమున విస్మృతిపథమ్మ నొందకుండ
నెదుట సాక్షాత్కరించెడు నేమొ జేపు

[క్లార్క్ హాస్టల్]

దాగిలిమూత

ఆ వినీలతరుచ్ఛాయలందు నైక్య
మైన మన నిర్మలపరిణయాంచలమున
స్నేహపుష్పమ్ము పరిమళించిన వికాస
వైభవము సుళ్లుగొను నాటపట్టులందు

అంటి దాగిలిమూతాట లాడుకోర్కి
కలదు నా కని తల్లి యెక్కడ నటన్న
పలుకు నా నోటిలో వెలువడెనో లేదో
ప్రేమదేవత సాక్షాత్కరించె నెదుట

నీలనీరద మాలికాన్విత నభమ్ము
వెలువరించిన మెఱుపుదీగెలతళుకులు
దిద్దికొన్నది శ్రావణేందిరవిధాన
ముగ్ధమూర్తినై కన్నులు మూసికొంటి

ప్రావృడాగమమారుతస్పర్శఁ గొనిన
కుసుమముల చల్వ లింకించుకోన్న చిన్ని
వ్రేళ్ళుల న్నేత్రములు గప్పి పిల్లి వచ్చె
నెలుక భద్ర మ్మాటంచుఁ జాటించి విడచె

నీ లావణ్యారసంపుఁ గ్రొన్నురుగు వన్నెల్ దోఁచి రాగోదయ
శ్రీలాలిత్యము గుంజుకోగనుట విన్నేరారుణాబ్జంపుఁ గాం
తాళమ్మున్ రగిలించు చూతకిసలాంతర్ద్యోతమానాంత్యసం
ధ్యాలక్ష్మీతనులిప్తకుంకుమముచాయన్ నిన్ను వెన్నాడితిన్

ఈ గులాబీపూవుటీరంపు మొత్తమ్మె
లో దుష్టకంటకబాధఁ గొనక
చెరలాడితిని నవాసృగ్బిందురేఖారు
ణాంశుమాలాశ్లోభియైన మేను
నా మనోరాగచిహ్నమ్మగా నునుఁబచ్చి
తేనెలక్రొంగ్రొత్తతీపుపసలు
జార్చు మందారప్రసవగుచ్ఛమధురసౌ
రభములో నీ యనురాగమహిమ

చదువుచును నిన్ను వెదకితి సంతతమ్మె
నాదువీనుల శబ్దించు నీదు హస్త
కంకణారవమును బాదకంజనూపు
రధ్వనియుఁ దోడుగా నహోరాత్రములును

అది భయంకరమై తోఁచె నా నిశీథి
వెల్లివిరిసిన జ్యోత్స్నాప్రఫుల్లరచన
లిప్తలో వారిదాంతర్వ్యలీన మగుట
పోయితిని తల్లియున్న పూబొదకుఁ దిరిగి

కాని కార్మొఁన్న కటికచీఁకటులలోనఁ
దుడుచుకొనిపోయె వచ్చినయడుగుజాడ
ఆ తటిని విన్చె వలపులజోతి వెదకి
కనుఁగొనక వట్టి దాత్మవికాస మనుచు

అదిమొద లీ వనాంతరమునందు జపాప్రసవంపు రేకులన్
గదుములుగట్టు రక్తిమము గద్గదికం గొన కూనరాగఁపుం
బదముల నెన్నిపాడితినొ స్వాంతము పొర్లు వియోగబాష్పపుం
జిదురలు రాలు పుప్పొడుల ఛిన్నహృదంతరసీమ దాఁచుచున్

అపుడు వినవైన నీ కంకణఁపురవమ్ము
చెవులు చిల్లులువోవ నంచితము నాదు
హృదయమున మాఱుమ్రోయుటలేలొ ప్రణయ
ఘంటికాదివ్యనాదసంకాశ మగుచు

పొరలు పొరలైన మేఘుఁపుండెరలమధ్య
రక్తిగట్టిన యా సాంధ్యరాగలక్ష్మి
నాట్యరచనావిశేషమ్ము నా ప్రణయఁపు
వింతపిచ్చికి సరి వెక్కిరింత యేమొ

ఆ కాలాంబుదమాలికావిళితమాయాసాంధ్యరాగంపు వే
ళాకోళంబులు లెక్కసేయుదునె లీలాసుందరభ్రూలతా
వ్యాకోచమ్ములలో దరస్మితము నాపైఁ జింతునే నీగతిన్
నీకార్పణ్యము గడ్డకట్టుటలు చన్నే దివ్యమందారమా!

కోటగట్టిన వర్షాభ్రివాటివెనుక
ఆదిసంధ్యావిముగ్ధరాగోదయమ్మ
బాలభాస్కరు మించు నీవేళ నైన
ఈ వియోగంపుటూట చాలించవలదో

ఏ పొదలమధ్య దాఁగినావో పరిభాత
మందమలయానిలమున నీమాట లేదు
చిక్కెడే నీవు నా దృఢాశ్లేషమందు
కలసిపోదము తల్లియిక్కకు ముదమున

[ఒంగోలు]

భవిష్యత్తు

తళుకు లీనినది సంధ్యారాగరచన కై
ఎన్నిన కాలమేఘుఁప్రుం దునుకలందు
నెఱజాణయైన క్రొమ్మెఱుఁగునాట్యము వెంట
జడిగొల్పినాఁడు మేఘుఁడు రసమ్మ్ము
గిరికుమారుని ప్రేమగీతాలపొంగు వాఁ
కలు కట్టినది పాలకడలివఱకు
పులకరించినది గట్టులు పొర్లుసెలయేటి
కౌఁగిలింతలకు కంకరపొలమ్మ్ము

అనుపమప్రేమచిత్రమ్మ్ము లన్ని యొకట
విలుచుకొనియు నాయెడ నొక్కవిక్రృతి పూని
ఇట్లు నా హృదయమ్మ్ము దహించునేలో
శారదమనోజ్ఞనవవికాసమ్మ్ము పెంపు

ఈ స్వాతికార్తె రానేవచ్చె తనవెంట
పడుకొర్రిమ్మెఱుఁగుతళుక్కునడుమ దాని
రదనకోరకములరాపిళ్ళలో సాన
దీటిన చిఱునవ్వుతేట కొంత
దాఁచిపెట్టుకొని రాఁదగదో మిన్నున బొర్లు
గట్టి పాఱెడు బలాకములమార్గ
మనుసరించితిని సాయంకాలసంధ్యావి
హారమ్ము లంధకారావృతమ్ము
లగు ప్రదేశమ్మువఱకు రాపాడు మేఘు
సముదయమ్మునఁ జెలఁగు గర్జనలెకాని
దాని ప్రణయవిపంచికాతంత్రులందు
హాయిఁగొలిపెడు గీతమ్ము లందలేదు
నిరు డీరోజులలో ప్రభాతసమయోన్మేషాంబుజాతమ్ములన్
మెఱయున్ మంచులచేత నా ప్రణయసందేశమ్ము పంపించితిన్
తిరుగా నేఁడు తుషారదూతికలు రానేవచ్చె రావేమి త
త్సరసాలోకనమార్గణాంచలము లుద్ధారించు రాగచ్ఛటల్

ఈ వియోగవ్యథావల్లి యిట్టు లెన్ని
స్వాతివర్షాంబుధారల చవులుగొనునో
ఈ ముసరుకొన్న మేఘమ్ము లిట్టి విరియ
మంజులము కావొకో చంద్రమండలమ్ము
మించుకొనివచ్చు నీ స్వాతిముసురులందు
ప్రళయనిర్ఘాతపాతముల్ ప్రబలు నేమొ

[క్లార్క్-హాస్టల్]

అవధి!

విచ్చిన శరన్నిశీథినీవేళలందు
బయలుప్రాకిన తారకాస్వప్నకథలు
నాకు దుస్సహ మైనవి నీకుఁ జెలిమి
కత్తి యాటఁగచా చలిగాలి విసరు

ఈ చలి వియోగరాజ్యంపు చెల్లఁబోలు
నీ మనసు మూలమూలల నిదురవోవు
ప్రణయమకరందమాధుర్యమున లవమ్మ్మ
సంతరించుక వచ్చెనా చాలు నాకు

అలసిపోతిన యేనాఁటి కంతులేని
కాలచక్రంపుటాకులకదలికలకు
ప్రణయనీహారశీకరార్ద్రిమ్మ్మ నీదు
దృగ్విలాసమ్మ్మ నను సేదదేర్చు చెపుడు

ఎంత యత్నించి వెలుఁగలే దింత హృదయ
దేవళమ్మున దీపావళీవలయము
స్నేహపూరమ్మ పొంగు నీ చిన్ని మేను
క్షణము మెఱసిన నట ముట్టుకొనునో యేమొ

చికిలిపూ దేనెలకు తుషారకణములకు
నేమి సంబంధ బాంధవ్య మీ శరత్ప్ర
భాతవేళావికాసిపుష్పములకొనల
కలసికొన్నవి ప్రణయశృంగార మొలయ

[క్వార్క్-హాస్టల్]

ప్రేమ ప్రకృతి

౧

నీదు వదనాంచలములు పండించుకొన్న
మందహాసమ్ములకు మాఱు మస్సృణదీర్ఘ
వేణికానీలకాంతులు విప్పు మల్లె
పూలుకప్పును నా ప్రేమలీల లచట

అది నా కేమి కటాక్షవీచికల నోలాడించు లేకున్న మా
ను దివౌకఃప్రమదానురాగము స్రవించున్ దివ్యగంగోర్మికా
పదవేగమ్ములతోడ నా ప్రణయభావశ్రేణి డెందమ్ము పొ
ర్లి ధరిత్రీవలయంపుటొడ్డులను ప్రేరేపించు రాగచ్ఛటల్

నీ పలుకు పుట్టతేనెపొందికలు నాకు
కోకిలామంజులస్వనాంకూరములను
నా ప్రణయ దివ్యగానమ్ము నాఁటు దెసల

తావుల్ చిమ్మకపోవనీ ప్రణయమందారమ్ము నీలోన ఆ
శావై ఫల్యము లేదు నాయెడ శరచ్చంద్రార్ధరేఖోదయ
శ్రీవిన్యాసలవమ్ములో నమృత మూరింపన్ బ్రయత్నించెడున్
భావజ్యోతుల కాటపట్టయిన నా స్వాంతమ్ము రేకెత్తెడున్

౨

నీకు నాయందు ప్రణయమ్ము లేకపోవ
నిమ్ము నా సకలమ్ము నీకే నిజమ్ము!

[క్లార్క్-హాస్టల్]

నీవు నేను :

త్రిభువనమ్ములలో రసోద్దీపనమ్మ
వెల్లివిరియించు ప్రణయరూపిణివి నీవు
నీ దరస్మితరోచిఃప్రసాదకాంక్ష
కొనలుసాగిన ముగ్ధభిక్షుకుఁడ నేను

అమృతమునకు మాధుర్యమ్ము లలవరించు
కలశవారాశి వీవు నీ యలల లేత
పులకరింపులనునుఁజలువలకు మురియ
నెడరువేచిన బాలచంద్రుఁడను నేను

స్వర్గధామమ్మునందు విస్ఫారదివ్య
శోభ లడరించు నిర్మలజ్యోతి వీవు
విమలసుస్నేహపూరనివేదనమ్మ
లొదవ నిను బూననెంచు ప్రమ్మదను నేను

సందువోయిన నా పూర్వజన్మతపము
పట్టుపఱుపఁగలేని యుపాసనాఫ
లైవతమ వీవు నీదు ప్రత్యక్షమునకు
గడియ లెంచుచునుండు భక్తుఁడను నేను

జన్మజన్మాంతరముల నా స్వాంతవీథి
నీ సుధాస్వాదులజ్జావిలాసరేఖ
పఱపి కికురించిపోయిన మెఱపు వీవు
నేను నీమార్గములు చూచు నీరదుఁడను

ఏ యనంతకాలమునాఁటి దీ ప్రణయము
నిండె జీవితాంతర్వాహినీతటముల
నీవు జీవనదాత్రివి నేను జీవి
నీవు లేకున్న నా లేమియే ధ్రువమ్ము

[కార్క్-హాస్టల్]

ఈ పినాకిని పుట్టిన దెచటో!

ఈ పినాకిని పుట్టిన దెచటో! వర్ష
సమయలావణ్యరేఖాప్రసాద మొలయ
పొదివికొన్నది విక్రమపురతటంపు
టిసుకలో ప్రేమమార్గ మూహించు నన్ను

ఈ పినాకిని పుట్టిన దెచటో! నేను
నిలిచియున్న తటమ్ము కొంచెమును నురుగు
లెత్తిన ప్రవాహమున విరియించుకొన్న
దమలినప్రణయార్ద్రసౌఖ్యముల కేమె!

ఈ పినాకిని పుట్టిన దెచటో! నన్ను
ముంచుచును దేల్చుచును గొనిపోవుచున్న
దచట వారాశిగర్భమ్మునందు నొక్క-
యిగురురత్నంపుఁదునుకఁ గావింప నేమె!

[గుంటూరు కోర్రపాటివారి
యింట్లో రాత్రినిద్రలో]

అమృతభిక్ష

ఈ ధనుర్మాసమునఁ దలపై ధరింపఁ
బడిన యక్షయపాత్రతో వాడవాడ
లందుఁ దిరిగి వేసరితిన యందరాని
ఫలమవైన నీ పాటలు పాడలేక

నీ గృహాంగణభూమిపై నేర్పు టవధు
లైన సంక్రాంతిముగ్గుల కైన కుంచె
నీ యమృతముగ్ధహస్తమ్ము నా యెడంద
కలఁపుకొన్నది ప్రణయరాగంపుఁగళిక

నేను శ్రాంతుఁడనై వచ్చి నీ గృహమ్ము
ముందు నీవుపెట్టిన గొబ్బిముద్దలపయి
పడగలెత్తిన తావిగుమ్మడులయందు
నీ విధము చూచుకొని త్రపాన్వితుఁడ నైతి

నీ కృపామాగ్ధ్యమున పులకీకృతుఁడను
పారవశ్యమ్మ్మునన్ మేను వంచుకొన్న
నాకు పెట్టుము భిక్ష! అలోకమధుర
ధామమున దైన నీ ప్రణయామృతమ్మ్మ
[వంగోలు]

ఓర్పు

ఓయి పూర్వానిలార్భక! నీ యదృష్ట
రేఖ వంగిన యీ శీతఋతువునందు
తోలుకొనివచ్చెదవు సముద్రాలనడిమి
జలదముల మొల్కచేలపై జాలిచేత

ఈ ధనుర్మాసపుంజలి కింత బిగిసి
కొనినయవి వానచినుకులు కనుటయెట్లు
నీ నడతయందునన్ రసాన్వితమయైన
దవసరము కాలమానమ్మ నరయ దనుట

నీవు కారణమైన యీ తీవెమసుగు
పైరుపచ్చలకున్ జీడ పంచునేమొ
చిత్తమునయంమఁ దాలిమి చిక్కఁబట్టి
వేఁచికొను పునఃశ్రావణవేళ రాఁక!

[ఆలూరు]

అంతులేని యాత్ర

యీవనలక్ష్మి పల్లవిత మైన వసంతపు కెట్టిసంజలన్
దేవి! త్వదీయపాదనఖదీప్తులు నా హృదయంపు మొగ్గలో
భావిసుమంపు టాకృతులు వ్రాసిన యప్పటనుండి యీగ కో
జీవనధార నా ప్రణయసింధువు పాఱు తదంతరమ్ములన్

నీ సరళంపురూప మది నెమ్మనమందున ముద్రితమ్ముగా
మూసిననేత్రముల్ హృదయమూర్తిపయిన్ నెలకొల్పియెన్నిపూ
జాసమయమ్ములన్ ప్రణయసాగరమున్ మధియించినానో ల
జ్జాసమమైన నీ యమృతహాసము కొంచెము సేకరింపగన్

ఈ మధుమాసపుంబ్రకృతి యెత్తిన మేఘపతాకలందు సం
ధ్యామదిరాక్షి రక్తిమెయి నద్దిన చిత్రములంటి దివ్యతే
జోమధురమ్ము నీ యునికి సూచితి మత్ప్రణయార్ద్రవీక్షణ
గ్రామ మనంతమార్గములకై ప్రసరింపగ నాటనుండియున్

ఏ జన్మమ్మున ప్రాయఁగాబడియెనో యీపుణ్యముల్ మన్ముఖాం
భోజాతమ్మునయందు మూఫులుపడెంబో యంతభారమ్మునీ
పూజాద్రవ్యములైన నాహృదయమున్ పొంగించె ప్రేమాపగా
భ్రాజత్తుంగతరంగరంగముల పై పై నన్ను తేలించుచున్

ఇవి తలపైధరించి సివమెత్తిన నే ననురాగవాహినీ
ప్రవిమలసర్వతీర్థముల పాతరలాడితి నల్పభావనల్
తవులఁగరాని యక్షయపథమ్మున నీ వొక మిన్నుచుక్కవై
దివమునుబోలె భూతలము దిద్దుచునుంట యెఱుంగ కక్కటా!

ఇక్కడ నేటి కిట్లు మెఱయించితి నీ పరిణయమ్మ! నీవు నా
చుక్కవు! పూజకై వలయుసొమ్మ నివే కొను పారవశ్యపుం
జొక్కున నాదుమానసము సోలిన యప్డనురాగబంధముల్
స్రుక్కఁగఁ గన్మరంగెదవుసూ! జలదప్రతిసీర లొడ్డుచున్

ఈ ప్రణయయాత్ర ముగియలే దింక ముగియ
దనుము నా చుక్కవైన నీ వస్మదీయ
మానసాభ్రమ్మ నవ్యయమధురరాగ
మూలమునయందు లీన మైపోవుదనుక!

[అనాతవరం]

పడవపగిలిన!

ఇది పగిలిపోవు ననుభయ మిన్నింతవఱకు
ఈ తలంపున ఆనంద మిపుడుపొంగు
పగిలిపోయినచెక్కల పట్టువిడున
కీవు పాథోనిధానమ్ము నీదెద వని!

ఇది పగిలిపోవు ననుభయ మిన్నింతవఱకు
ఈ తలంపున నిపు డుల్ల మిగురులెత్తు
తునిగిపోయినచెక్కలతో పయోధి
గర్భమున రత్నరథ మిూవు కట్టెద వని!

ఇది పగిలిపోవు ననుభయ మిన్నింతవఱకు
ఈ తలంపున నిపు డాత్మ కింతశాంతి
విఱిగిపోయినచెక్కల దరికిజేర్చి
నీ చితికి కాష్ఠములుగ మన్నించెద వని!

[వంగోలు]

తూర్పు దిక్కు

ఓ ప్రణయరాశి! ప్రతికూల ముగ్రపవన
వీచికాఘట్టనమున కంపితుండ నయ్యు
కారణ మ్మేమొ నిను తూరు పాఱబట్టు
కాంక్షయొక్కఁడె నా యాత్మ గలఁచివైచు

ఇన్నిక్రంతలజల్లెడ! యిది యెవండు
చేసినదొ! తావకామృతస్నిగ్ధమధుర
హృదయమున నికరమ్మ్ము నూహించు నాస
నేను దీనిని చేతఁబూనితిని కొంత

హస్తములు పడిపోవు నెల్లప్పుడు నాకు
ప్రాప్తమైన యీ జల్లెడ పట్టలేక
ఐన రేగెడు నీ పొల్లునందు ధూళి
ధూసరితగాత్రుఁడను కృతార్థుఁడను సుంత

అనిల ముగ్గిమ్మ్నగా వీచు ననుము దాని
యుద్ధతికి నాగలేక యీ యొక్కజ్లె
డయును గళితమ్మ్న యనుము హ స్తమ్మ్ననుండి
నా ప్రయత్న మ్మ్నదేరీతి నడచుచుండు

అది మహాతీవ్రముగ వీచు ననుము కొంత
గాకపోయిన నికకొంత గాలి యించు
కంత యనుకూలమైన నా కదియ చాలు
సీ నికరమైనహృది కొంచెమైన చూతు!

[తెనాలి]

దృక్పరిణామము

౧

అది హఠాత్సంభవము శంప లగుచు నీదు
కనుతుదలు మున్ను చిత్రమ్ముగా మెఱయుట
నవనవోన్మేషరాగమ్మ నాదు దృష్టి
యంతయును గుంజుకొంటివ యంతలోన

అతిశయితచంచలము నీ దృగంతమందు
త్రోవకై త్రొక్కులాడు నంధుఁడన యయ్యు
నిలువఁబడితిని ప్రణయసంచలితముగ్ధ
భావనైశ్చల్య మది యూఁతపట్టు గాగ

౨

ఉన్నయటు లుండి నా దృష్టి నూఁచ్చుకొనిన
తెప్పలు బిగించుకొంటివి రేకు మొగుడు
నా కనుల్ సుళ్లుతిరుగంగ భీకరమ్మ
చిమ్మచీకటిలో గుండె చెదరిపోయి

అవశమైన మదీయదేహమ్మ్ల భీతి
కుంచుకొనిపోవ తంత్రులు కొన్ని తెగిన
హృదయవల్లకీగళదస్రగ్రేఖలందు
నార్ద్రరాగమ్మ్ల లూరె నిరంతరమ్మ్ల

3

ఇప్పు డున్మేషములు భవద్ధృక్కులందు
నవనవోదయవర్ష లక్ష్మ్ల వలె నమృత
సంభరితమయ్యు నిట్లు విషాదమధుర
నిశ్చలమైన్ల దేలా? నీ నింపుజూపు

అంత నిలుకడల్ నీ వీక్షణాంచలములు
ప్రణయవాహిని యట పేరుకొనియె నేమొ
మన పరస్పరభావిజీవనచరితము
చదివి యట దుఃఖమో సంతసమ్మ్ల పడుదు

[వంగోలు]

ఈప్సిత లేఖము

అది నడచువేళ నేలఁజీరాడు కుచ్చె
లేపుమమ్మున నొక త్రసరేణువు నయి
దాని తనువునఁబుట్టు స్వేదమునఁ గలసి
కరగిపోదును చూప మేర్పఱుపరాఁక

అది యుషస్సున మొనరించి యంతఁ గట్టు
కొనిన పచ్చని పట్టుదుకూల మందు
నార్ద్రిమగు లేజరీయంచునై తదీయ
దేహమున గగుర్పాటులు దిద్దుకొందు

అది శుచిభూతయై దేవతార్చి పూజ
లైన వెనువెంట తన పూతహస్త మంటి
హారతికి వెలిగించు కర్పూరమునయి
వాసనలుచిమ్మిదును దాని వదనమందు

అది సుధారస మొలుక మాటాడునపుడు
దాని నాభిమూలమున నుద్గతమనోజ్ఞ
ఘణితులం దొక్క-ప్రణయ భాషణము నగుచు
త్రోవలో దాని రసన కంటుకొనిపోదు

అది త్రికాలమ్ము సేవించు నాకుమడుపు
నై తదీయాచ్ఛదంతసంహతుల నలిగి
యైన రాగమ్మునన్ దాని యధరమునకు
నిత్య నైవేద్యపాత్రికల్ నింపుకొందు

అది చిదుమరానిసిగ్గుచే నదుమఁబడియు
నధికమా ప్రేమపారవశ్యమునఁ దీయు
కూనరాగమ్ములోని సంకుచితసూక్ష్మ
భావనిర్దిష్ట మవ్యక్తపదము నగుదు

అది ప్రతినిమేషమును పీల్చునట్టి గాలి
నై తదీయోష్ణర క్తనాళాంతరములు
మందముగ గాఢముగ నిల్చి మండు విరహ
వేదనానలమున నులివెచ్చ నగుదు

దాని హృదయపీఠిక నధిష్ఠాత నగుదు
ప్రణయినీవదనాంచల భాగమందు
నొక్క చిఱునవ్వుతరఁగనై యూగుచుందు

ప్రణయినీశ్లిత్లలద్భగంత పాతమందు
కరడుగట్టిన యొక సుధాకణమ నగుదు

ప్రణయినీప్రసూనాంగసంస్పర్శ తగిలి
తగులనివిధాన కలిగినంతనె యనంత
దివ్యరాగప్రవంతిలో తేలిపోదు

[వంగోలు]

రేపు

౧

ఈ మహానిదాఘము మున్నిరీక్ష్యచండ
సూర్యకరకృతమ్మగు పాపకార్య మటవె
ఒడలు దహియించుకొను నీ వియోగవహ్ని
కుండమున నాజ్యధారలు క్రుమ్మరించె

నల్లమలలందు మిక్కిలి చల్లన యట
మారుతము దారిలో నెట్లుమాత్రె! భీష
ణాతప్లేష విషమ రూపాంతరమ్మ్మ
చెంది పడమటిగాలి నన్ చెరగివైచె

నాదు భావాభ్రపథము సంతతము వెదకు
ప్రియ్యమీ ప్రణయినివి సీవును నిదాఘ
తీక్ష్ణ రోహిణీ వేషమ్మ్మ దిద్ది మండి
పడితి వేలొ నా హృదయమ్మ్మ పగిలిపోవ

అసహజమైన నీ నడతయందలి నిర్దయలోన క్రొగి మా
నసంపుఁబగుళ్లలో ప్రళయనాట్యంపునాంది పఠించుకొన్న నా
యసువు లతివ్యథాకులము లర్ధనిమీలితలోచనాంతబా
ష్పసముద్గమ్ముల్లలో నిదురపాలయి చిక్కిన వేమిచిత్రమో!

కలంతనిద్దురలో నీవు కన్నుగొనల
నొకటి రెండు బాష్పాంబువు లుబుక ముగ్ధ
మృగశిరాకృపమునఁదోఁచి స్మృతిపథమున
'నాథ! తేపుగదోయి!' యన్నయటులయ్యె.

ఆ నిమిసమ్ములో హృదయమందున నాసలు రేఁగ చూచితిన్
నీ నయనాంచలమ్ముల ఘనీభవమయ్యె దయారసాంబుధుల్
ప్రాణమువచ్చి నిన్ను భుజబంధమునన్ గరగింప లేచితిం
బో నను మోసపుచ్చి యిటుపోదువె కాలములోన లీనమై

[వంగోలు]

కృష్ణవేణి

ఈ తరంగమాలాకుల కృష్ణవేణి
నైకతనిషణ్ణుఁడను నీ ప్రశాంతమధుర
మోహనవిముగ్ధరూపమ్ము ముంచుకొన్న
నా మది యనంతభావసంకలిత మిపుడు

బురదలై యానకట్టలు పొరలిపాఱు
నీ యెఱుపునీరు మామకస్మృతిపథమున
నంకితమ్ము విపర్యాసితానురాగ
దళితహృదయుని రక్తాశ్రుధారవోలె

ఎట్టులో ఈదుదున యన్మ కృష్ణవేణి
క్రమ్మకొను గాఢసంతమసమ్మ నందు
కడుభయంకరములు తూర్పుకనుమ లదియు
దాటలే నెట్లు నీ దివ్యదర్శనమ్మ

కనుల కందని వాహినీగర్భమట్టు
లతి దురూహ్యాభీకరము నీ యంతరమ్ము
కొదమనెలవంకరీతి నా కొండలెక్కి
నీవు మెఱయుదువే రమణీయమూర్తి!

నీ విలాసమ్ము ప్రతిఫలించిన జలమ్ము
ప్రాపి యున్నత్తుఁడను ప్రేమభావమందు
ఈ నవతరంగడోలిక లెక్కి యూఁగు
చాయ నంత సాగరసంధి నరయఁబోదు.

[క్లార్క్-హాస్టల్]

ఆ గవాక్షము

ఆ గవాక్షము మెంత దయారసార్ద్రహృదయి!
అనునిమేషమ్మ్మ విద్యుల్లతాభమైన
ప్రణయినీమూర్ధరూపలావణ్యరేఖ
లవము నా దృష్టిపథమునఁ దవులనిచ్చె

ఆ గవాక్షమ్మ్మ చేసిన దనుము పుణ్య
మమృతవల్లరియైన ప్రేయసీ కరాబ్జ
గళిత మధుర మరంద శీకరము లందు
కరగిపోవుటఁజేసి నా కన్నుగొనల

ఆ గవాక్షమ్మ్మ తా నెంత యమృతరాశి!
ఎవ్వరునులేని సమయాన నేగి దాని
స్పర్శసుఖమున పులకలు జాదుకొనఁగ
ప్రణయమున ముగ్ధుఁడను పరవశుఁడ నైతి

[క్లార్క్-హాస్టల్]

ముగ్ధ ప్రణయము

చిత్తమున నిన్ను భావించి చెవులుసోకు
ప్రేమఝుంటూరవోదితావేశవశత
పోను నీ మందిరద్వారభూమి దనుక
అలసభావమ్మున న్నంత నలముకొనును

నీ పవిత్రోత్తమాంగపూజాపరత్వ
మున విరిసికొన్న నాదు లోచనసుమమ్ము
లభినవోన్మేషలజ్జాభరానతములు
ముకుళితమ్ములు నీ పాదపూజ కగును

అంతవఱకు సుధాప్రసన్నాతిమధుర
మోహనశ్రీకమైన నీ మోముదమ్ము
ముగ్ధలజ్జాదృగంతమై ముడుచుకొనును
భక్తునకుఁ దగినట్టి దైవతమ వీవు

తనువు ముచ్చెమ్మటలుపోసి తప్పిదారి
ఎట్టలో గర్భగుడి ప్రవేశింపఁగలను
ప్రణయభావాతిముగ్ధదేవతకు నీకు
విమలకర్పూరనీరాజనమును పూని

అదియు వణకెడు నా చేతులందు కలఁగి
పొడమునిట్టూర్పులో నారిపోవ నిమ్మ
చీకటులుబాపు నీ రూపు రేకలందు
నొక్కనిముసమ్మ వెలిఁగి ధన్యుఁడను నేను

[బందరు జట్కా-బండిలో]

నిత్యక్రీడ

ఉదయసంధ్యానవాంశువు లదుమ దద్ది
రిల్లి ఆశాంతములనుండి మెల్ల మెల్ల
కుంచుకొనిపోవు నీ నీడకొనలవెంట
చేరుకొందును నీ పదాంభోరుహాములు

ప్రబలమధ్యాహ్నతీక్ష్ణాతపమున కలఁగి
అలసిపోయిన నీ నీడఁ గలసిపోయి
ప్రణయభావాతిమధుర విశ్రాంతికొఱకు
నీ శరీరాంచలములంటి నిలిచియుందు

అపరసంధ్యార్ద్రిరోచుల నమృతరాగ
మంజురంజితమై సాగి మఱల దెసలు
క్రమ్మికొనిపోవు నీ నీడఁ గలసి వెడలి
ఆ యసంతదిగంతమ్ము లావరింతు

[బందరు గొడుగుపేట]


తిరస్కారము

నీ మనోహరమృదుకంఠసీమఁ జేర్చి
నీ ప్రసూనమాలిక సంతరించి తెచ్చి
ప్రేమభీరుత్వమున త్రపావిహ్వలుఁడను
జారవిడచితి నీ పాదసవిధభూమి

ఆ ప్రణయపారవశ్యమ్మునందు నాదు
హృదయమున నాసలూరె నీ వెత్తి దాని
గళమునందాల్తువని నీదు కఠినపాద
తాడనమ్మున నది చెన్నుతఱుగు దెఱుఁగ

నా ప్రణయమాల్య మిటు శీర్ణమై ప్రసూన
దళము లెప్పుడు ధూళిలోఁ గలసిపోయె
అప్పుడు నా హృదయమ్మ్ము సహస్రధావి
భిన్నమై నెత్తురులు తొండవించె నందు

(৩১৭৪



১৫(৬)

నీ శేషమాల్యమ్ము ధూళిధూసితము హృదయ
గళితశోణితధారలో కడుగుకొనుచు
నేమినేతు నిరాశానికృష్టదృష్టి
లేమ! నీ నుండి మరలింపలేక పోతి

మాల్యశేషమ్ము నెడఁదలో మడుచుకొనుచు
నా హృదయవీణె తంత్రులు నద్ధమైన
యెడ వడలిపోవనెంచులో నిట్టెచూతు
నీ కనులయందు కన్నీరు నిండితొలఁకు

విశ్వరూపము

ప్రథమసందర్శనమునసే ప్రణయమూర్తి
నాదు కనుపాపలందు సంధానమయ్యె
నది సురుఁగకుండ నా ఱెప్ప లదుముకొంటి
క్రమముగా నది నా యంతరమున నిండె

అంత భరియింపలేక నా యక్షియుగ్మ
మల్ల తెఱచితినో లేదో యంతరమున
ప్రతిమ బ్రహ్మాండగోళమ్ము పట్టలేదు
నేను నిలువను తావు సుంతైన లేక

ఆ ప్రణయరాశి విశ్వరూపప్రకాశ
మునకు నంధుఁడనై నేను మూల మూల
లొదుగుకొనిపోవుచుంటి నన్నుద్ధరింప
తలఁపుఁగొన దది తనలోన కలుపుకొనదు

[క్లార్క్-హాస్టల్]

ప్రణయలేఖ

నా మనోహారిణికి రసోన్మాదినైన
నేను వ్రాసినలేఖ నా ప్రాణముద్ర
లుంచి మడిచియు తుదకు పంపించనేర
కప్రయత్నుండన్నైతి నిద్రాంకమందు

అమృతనిష్యందమధురమ్ము లక్షరములు
స్వప్నమున నా హృదయరక్తసంకలితభ
యంకరాసహ్యరూపమ్ము లగుచు పేర్చి
అంతకంతకు నా కన్నులందు పొడిచె

చెంత గూర్చున్న ప్రేయసి సితవిలోల
లోచనాంతమ్ములందు వెల్లువలు పాఱు
బాష్పసంప్లావితాక్షరపంక్తు లస్ర
వాహినులు ముంచె నా యల్పదేహయష్టి

పెల్లయినభీతితో దద్దరిల్లి లేచి
కనులు తెఱువకయే లేఖకై తడవితి
పడక నలువంక లొకవింతభావమందు
తగిలి నా హస్తముల కది తగులలేదు

ప్రళయసమయధ్వంధ్వానిలభయదమైన
గాలిలో కొట్టుకొనిపోదు గద అదృష్ట
శూన్యమున నా ప్రణయలేఖ సుళ్లువడుచు
నుల్లమిది జివ్వుమనిపోవు నుండి యుండి

[క్లార్క్-హాస్టల్]

ఏమిటిది

ఇది యనుభూతపూర్వమా నీ ప్రణయము
ప్రకృతి హృదయాంతరమ్మున ప్రతిఫలించు
నీదు రూప మ్మనుసరించు నాదు మేను
గాలికంటెను చులకనై తేలిపోవు

ఇది యనుభూతపూర్వమా నీ ప్రణయము
నీ యగాధ మనోవాహినీ ప్రవాహ
పాతమున కొట్టుకొనిపోవు నా తలంపు
లధిగతాశాంచలమ్మునై యల్లుకొనును

ఇది యనుభూతపూర్వమా నీ ప్రణయము
అవ్యయప్రేమరాశి నీ యాత్మలోన
నడఁగిపోవుచు నా వేదయంతరాత్మ
దివ్యశోభానివాసమై తేజరిల్లు

[క్లార్క్-హాస్టల్]

ఏనాఁటికాంక్ష

మొదట నే హ్రస్వమూర్తినై పొదలువేళ
కనులఁదోఁచితి గాలిలో కదలియూఁగు
చెట్టు చిరుకొమ్మతో దిగి చెంతమెరసి
పోవు నొక చిన్ని మిణుగురుపుర్వు రీతి

అందుకో చేయిచాచితి నపుడు నిన్ను
కాని నా హస్త మూరకే కంపితమయి
వాల్చుకొనిపోయినది దుఃఖవశమయైన
యుల్లమునమాత్ర మాశలు పల్లవించె

పెరిగితిని నిర్మలప్రేమసరసిలోన
నీదులాడుచు నిప్పుడు నెదుగుచుంటి
నెంతపెరిగిన నేమి నా కంత యంద
కీవు దూరమ్మ్నపోయెద వెగిరి యెగిరి

అంత యెత్తెదిగియును ని న్నరయనైన
లేన ఒకనాఁడు మబ్బులలోన నుండి
చూచితివి రెండులక్షలచుక్కలు పడ
నా మనస్సున నాశలు ననలువిచ్చె

నాకు తొక్కలు వచ్చుచున్నవి నభోంత
భూము లవి దాటిరా బుద్ధి పొంగి పొరలు
అచట నక్షత్రమండలి యవలనైన
నాకు నందుదు వన్న దే నాఁటికాంక్ష

[అనాతవరం]

ప్రణయాగ్ని

ఎడతెరపిలేక మండెడు నీ విశుద్ధ
వహ్ని నీ చేత రగిలింపఁబడిన మొదలు
నవనవానందకందమై నా మనమ్ము
తచ్ఛిఖామాలికలలోన తాండవించు

మాఱుచుండును నాకేమి నీ రచించు
గాలియం దీ శరీరరేఖలు విసీల
జలధరాచ్ఛాదితమ్ములై స్వాంతమందు
మారుతోద్ధూత మిది వేడ్చి మంట మండు

ఈ శరీరమ్ము తప్తమై ఈ యనంత
శిఖిశిఖామాలికలలోన జీర్ణ మనుము
భౌతికమైన్మైన యీ ప్రతిబంధకమ్ము
లేక యీ వహ్ని నిన్ కబళించితీరు

[క్లార్క్-హాస్టల్ |

ప్రళయము

భాద్రపదమట! విమలాభ్రపథము గ్రమ్మి
నీ విసీలాంబుదోద్గత మ్మా యఖండ
వర్షధారాప్రవాహమ్ము వచ్చి వచ్చి
నా హృదయగోళమునయందు నదులుగట్టు

జీర్ణవసనుండ నీ చలి చించుకొనెడు
నా కృశీభూత దేహమ్ముపై కి పొర్లు
నీ ప్రవాహవేగము నిల్వనీదు నన్ను
ప్రళయసూచనయే మొ నా ప్రణయమునకు

అంత కంతకు దుర్వారమై ధరిత్రి
యింతయును ముంచుకొనునటే యీ యకాండ
విలయజలరాశి నా నిరువేదజీవ
కళిక తనలోన నొక యశ్రుకణము జేసి

ఆ మహాక్రూరజలరాశియం దనంత
భంగము లుదగ్రగతుల నుప్పొంగు ననుము
అచట నా ప్రేమ యను మట్టియాకు పఱచి
నేను పవళించెదను సుధానిభృతమూర్తి

[క్లార్క్-హాస్టల్]

ప్రణయమూర్తి

మనసు కాపురమున్న నా కనుగొలఁకుల
సూదిమొనలు తేరిన వెచ్చిచూపులందు
వెడలు కన్నీటిబిందులు విన్నఁ బాఁకి
లెక్కఁపెట్టఁగ రాసన్ని చుక్క లగును

అవి కవోష్ణబాష్పములో ప్రేమామృతకణ
సముదయమొ నాదు హృదయరక్తమొ మఱేమొ
ఆ యనంతాంబునిధులు న య్యమృతకరుఁడు
ఆ చరమసంధ్యలందు నా కాటవిడుపు

అశ్రునిరాశలో ప్రిమింగిన హాలహాలము
హృదయమందు సుధాజీవనదులు గట్ట
నే నమృతశీతలుండనై నిలిచినపుడు
దేవతలకైన నేను పెట్టినది భిక్ష

హృదయము ద్రవించి ద్రవియించి యేమి యగునో
నాకు తెలియదు నవతరంగాకుల మ్మ
నూన కరుణారసాంబుధి నైన నేను
పొంగి బ్రహ్మాండభాండముల్ ముంచుకొందు

ప్రకృతి నా యాత్మలోపల ప్రతిఫలించి
ప్రణయినీరూపమున నన్ను పట్టుకొనును
కరగి నీకౌను పులకలు గ్రమ్మ్మకొన్న
యొడలు సానందపారవశ్యుఁడను నేను

[వంగోలు]

నా గూఁడు

జీవకళ లుట్టిపడు నొక్కచిత్ర మరసి
కరగి యమృతమ్మనైన నా కన్నెహృదయ
మే యనూహ్యమార్గములనో యేళ్లుపాఱి
నీదు సౌందర్యసీమ ఘనీభవించు

మధురమార్దవకంఠమ్ము మక్కళించి
మిత్రుఁ డొకపాట పాడును మేను వణకి
పోయి యమృతస్రవంతుల పుట్టినిల్లు
నీ గళవిలీన గీతిలో దాఁగుకొందు

హృదయమృదువీణె తంత్రులు కదలిపోవ
ప్రేమగీతమ్ము చదువును ప్రియసఖుండు
మనసుపెగులని భావమ_ర్మముల కలఁచు
నీ ప్రణయమూ_ర్తిలోన కన్నీరు నాకు

[బందరు]

కత్తి పడవ

కాగితమ్మున పసినాఁడు కట్టి కత్తి
పడవ పాఱుఁడునీటిలో విడిచినావు
పాలబుగ్గలపై నవ్వు తేలిపోవ
చిన్ని క్రేగంటిచూపుల ననున్నఁ జూచి

ఏను పసిబాలకుఁడను ని న్నేమరించి
తోడి చెలికాండ్రు నవ్వులు తూరుపెత్త
తడిసి ముడుతలువడిన యీ పడవ నెటులో
తెచ్చి నా పూవుఁబెద ప్రతిష్ఠించుకొంటి

అంత కొన్నాళ్ల కీవు నే నచట నిచట
గాలితరఁగల నీ నవ్వు తేలిరాదు
నీ సుధాపాంగరేఖలు నిలిచిపోవ
క్రుంగిపోయిన నా పేదగుండె నిప్పుడు

కాగిత మ్మాది యినుమునుకన్న నినుము
ఆ చిఱుతక త్తిపదనున కంతులేదు
అచట ప్రేమస్రవంతి యవ్యాహతముగ
కదలుచుండుటఁజేసి నా బ్రదుకు నిలుచు

కడకు నెత్తురుచెమ్మినఁ గ్రమ్మకుండ
పచ్చిగాయమ్మ్ము లవి యమఱాధ పడవ
కడిపితిని పొమ్మ్ము లక్ష్యలు కత్తు లచట
దిగఁబడున యన్న భీతిలో దిగులు నాకు

[వంగోలు]

ఆసురకృత్యము

ఎవ్వఁడే నీ గళమ్మునం దిరవుకొనఁగ
నేను విసరిన ప్రేమప్రసూనమాల
సడుమ నీవు చూడఁగఁ బట్టి నలిపివైచి
నీ కనులయందు నెత్తురుల్ నింపినాఁడు

భావిభాగ్యోదయ ప్రభాభాసమాన
సుందరమ్మైన స్వాప్నికానంద మందు
మైమఱచియుండ నెవ్వఁడే మచ్చరించి
నా యెడఁదలోన చురకత్తి నాటినాఁడు

ఈ నిరంతరతీవ్రబాధానికృత్త
మైన నా ముగ్ధహృదయమ్ము నంతరాళ
శూన్యతలి నెవ్వఁడే నిలుచుండఁబెట్టి
ఎడతెగని సంశయముల బంధించినాఁడు

ఈ యగమ్యవాయుపథమ్ము లేగనేర్చి
మననడుమ దూతలైన యీ వినయశీల
పరమపరమాణువులకు వాగ్బంధనమ్ము
నెవ్వఁడే కఠోరముగ శాసించినాఁడు

ఎవ్వఁడే రాక్షసుఁడు మనమీఁద నున్న
యవధి యంతయుఁ దానయై యాక్రమించి
వికటదంష్ట్రాభయంకరవికృతవదన ·
విషమహాసుండు నన్నిట్లు వెక్కిరించు

[అలూరు]

కార్తికపూర్ణిమ

౧

శారదదినాంతరమణీయసాంధ్యరాగ
విమలపథముల నీ నాఁడు వెలివిరిసి
నీ పరిణయరాగ మెల్లెడ నిండుకొనియె

ఆ యెగిరివచ్చు పూర్వదిశాభిముఖము
లైన పులుఁగులు తెక్క లల్లార్పులందు
మధురకంఠధ్వనులయందు మాటలందు
నీ బయలుదేరుసంగతియే భరించె

ప్రావృడంభోధరముల వర్షములు మోచి
శీతలమనోహరాంగసుస్నిగ్ధమూర్తి
ఉత్తరానిలుగర్భ ముజ్జృంభితే లూచె
నీ ప్రయాణభేరీకమనీయరవము

ఈ మనోజ్ఞకార్తికపూర్ణిమామహోద
యావసరమున పొంగి బ్రహ్మాండమంత
యైన నా యాత్రలో భవదమృతమూర్తి
నిరుపమవిలాసలేశముల్ పొరలిపోయి

నీ వెడలుదారి కాచుకో నిశ్చయించు
కొంటి

కానుకగా కన్నీఁగొలకులందు
దాఁచుకొంటి నిరంతరదహనశీల
చిరవిరహవహ్ని ప్రాణముల్ మఱుఁగుచోట
నేకరించిన యుష్ణాశ్రుకీకరములు

౭

నా ప్రయత్నమ్ము చూచి ప్రేమప్రశాంత
మైన నా నవ్వుమొగమువాగ్ధ్యమ్ము చూచి
నా చెలుల్ చుట్టపక్కములు నవ్వినారు

ఎడఁద లజ్జావిషాదమ్ము లిగురుతొడిగి
మొగము కుంచించి దుప్పటి ముసుఁగువెట్టి
చేయునదిలేక మేను సేర్చితిని సెజ్జ

ఆ కళాపూర్ణరాకాసుధాకరుండు
నా ముసుఁగులోన తలసూపి నవ్వినాఁడు

నా విషాదమ్ము పొంగులై నా నిరాశ
పొరలి నా మేను గద్గదస్ఫూర్తి జెంది
కలికికన్నీటికానుకల్ కారిపోయి
అలసి అర గూర్చి-నానుకావలయు నేను

3

నిదురలోనైన నూరట కుదురుకొనని
స్మృతిపటమ్మున నొకవింత మెఱుపు మెఱసి

నిరుపమప్రేమగీతమ్ము నీ రథమ్ము
గమనరావమ్ము కర్ణరంధ్రములు నిండి

ఆ నిమిషమందె కదియు నీ స్యందనార్ద్ర
చక్రధారల నేర్పడ్డ చాళ్లవెంట
నా హృదయభూమి నమృతమ్ము బాహిరిల్లి

త్రిభువనమనోజ్ఞ భవదీయ దివ్యరూప
లలితలావణ్యరేఖావిలాసదీప్తి
త్రోసికొనివచ్చి నా ఱెప్ప లోసరిల్లి
నేను లేచితి

నంతలో గానరాక
నీ రథము సాగిపోయె నిర్దిక్షణితి

* * * * *

కాలజీమూతముల్ హిమకరుని మ్రింగి
కాఱుచీకట్లు దశదిశల్ కళవళించి
నా కనుల్ కుంఠితములయ్యె నన్ను నేను
చూచుకొనరాక

హో రని వీచినిశిత
మైన యీదురుగాలి బ్రహ్మాండమందు
ప్రళయమ్మై తల్యతాండవ ప్రభలు రేగె

ఆ యుదయసూర్యు డనుదినమట్లు గాక
చండకిరణోగ్రమూర్తియై మండినాఁడు

శుక్రవారము

ప్రేమసుధాపూర్ణమైన నా హృదయ పాత్ర
ఈ దినము నీ పెదవుల కందింతు ననెడు
నాసలో కన్నువిచ్చితి నమృతసరసి
ప్రాతరున్మిషితమ్మైన పద్మమట్లు

ఆ త్రిలోకైకజనని పాదాబ్జసవిధ
భూమి మీలితనేత్రవై మోకరిల్లి
నీవు పూజాసుమమ్మవై నావు

హృదయ

కర్ణికామూలమున భక్తి కందళించి
అడరు పారవశ్యమ్మునఁ దొడిమ యూడి
నేను పూవునై పడితిని నీదు చెంత

జంటపూవుల అమృతనిశ్వాససార
భమున రోదసి శుక్రవారము నదించె

శ్రుతి

*

ఈ వినూతనభావముల్ తావిలేని
పువ్వులని అంధలోకమ్ము నవ్వ నిమ్ము
నీ దృగంతప్రణయరేఖ పాదు లైన
మధువు లూరించుఁబో నాదు హృదయమందు

ం

అంత శ్రమపడి పావన మభ్రగంగ
ధారుణికిఁ దెచ్చినాఁడు భగీరథుండు
అంత మధియించి కలశరత్నాకరమ్ము
అమృతభాండమ్ము పడసినా రమరవరులు

మత్పురానేకపుణ్యాజస్రములు పండి
జాహ్నవీస్వచ్ఛను సుధాస్వాదుమూర్తి
నైన నీ దివ్యసాన్నిధ్య మందుకొంటి
పుడమికిన్ స్వర్గమున కొక్కముడి రచించి

ఇంతకాలమ్ముగా నా కదృష్టము లయి
ఎన్ని అనందధామమ్ము లీ యనంత
భువనసంధుల భాసిల్లు నవియు నేఁడు
మత్పదాక్రాంతములు భవన్మహిమ జేసి

[బందరు] .

౭

ఈ నవీనవసంతమ్ము లెన్ని యెన్ని
ఒరసికొనుచున్న వభ్రంకషోజ్జ్వలముగ
మన విలాసాంఘ్రిపద్మలాంఛనపథమ్ము
పుడమి పరవశతన్ గగుర్పొడిచి పొడిచి

ఈ విలాసవసంతపు మెల్లలందు
మన కటాక్షాంచలమ్ములు పెనచుకొన్న
మధురరంగమ్ము లటవె మన్మథకుమార
జన్మవాసరోత్సవసముజ్జ్వలపథములు

[గూడూర్]

౩

నీ ప్రసన్నవాగ్ధ్యములు జీర్ణించుకొన్న
లేతనవ్వుదొంతర పిసాళించెఁ బోలు
కాక యిది యేమిటే యీ వికచవసంత
నవ్యమృదుమల్లికాప్రసూనముల పొలుపు

నా యెద పరీమళసనాథమై యనంత
భావవీథులయందు శంపాప్రకాశ
రమ్యమా నీ యదృష్టానురాగరేఖ
రీతులను పోల్చుకొనుచు పరిభ్రమించు

[గూడూర్]

४

నీ తొడ తలాడగా శయనింపఁగలిగి
దేవి! నా జన్మమున్ సమర్థించినాను
ముక్తిసీమంతినీత్రపాముగ్ధవరద
హస్తవలయితుఁడౌ పరమాత్మఁ బోలి

[నూజవీడు]

౫

మునుపు పద్యమ్ము వ్రాయుట యనిన గుండె
చీల్చుకొని నెత్తురుల్ బయల్‌జిమ్మె ననుట
ఇపుడు పద్యమ్ము ప్రేమ పొంగించుకొన్న
నా నవానందవాహినిలోని నలుసు

మునుపు పద్యమ్ము వ్రాయని దినము లేదు
ఇప్పు డానందపరమార్థ మేలుచున్న
న్నాదు హృదయాంతరాళమ్మునన్ ధ్వనించు
అసలు పద్యమ్ము వచ్చిన దని సతమ్ము

[వంగోలు]

౬

ఇమ్మనుజలోకగగనాంచలమ్మ్ లైన
తగులని త్వదీయదివ్యపాదములు దేవి!
నా ప్రణయశృంఖలాసాధనములచేత
తిగిచి యీ నేలపై సమర్పించినాను

మద్భుజాబంధమున మేను మఱచియును ని
రంతరము నూర్ధ్వమార్గమ్మ్ లనుసరించు
నీ గిలుకుటందె రవళింపో భాగమైన
మత్పులశ్రుతి దివిజధామములు మిట్టు

[వంగోలు]

2

నా హృదయమూలమున సమున్మత్తపరిమ
ళాభిరామమ్మలౌ ప్రణయాంకభావ
కుసుమమాలలు నీ ముందు కుప్పవోసి
చూచుకొ మ్మని నీ వంక చూచినాను

అమృతవాహినులందు విశ్వాములు తేల
నీవు కన్నులలో నవ్వినావు దేవి!

గళితగర్వుండనైన నా కంఠసీమ
రంజితమ్మైన రత్నహార మిమ్మదేమి
ఈ యమూల్యభాగ్యము భరియింప లేక
తడవ తడవకు పెకెలో దాచుకొందు
లు

[లయోలా]

ర

నీ యనంత కృపములకు నిలువ నీడ
యైన నా నిరుపేద దేవాలయమ్మా
నెట్లు తగినట్లు కై సేయు కెట్టు లని ని
రంతరము నాకు తీఱనిచింత దేవి!

నిమిస నిమిసమ్మా నిట సమున్మిషిత తావ
కాంక్షినీ రేజదివ్య రేఖాంక మిదియు
శబలితవిచిత్రరోచిరుజ్వల మలోక
మధురసౌందర్యసోపానమండితమ్మా

నాదు భాగ్యమ్మా నాలోన నాకె వెఱఁగు

[లయోలా]

ఱ

ఈ యగమ్యపర్వతపంక్తి లెక్కివచ్చి
నీ గృహాగ్రాంగణమ్మున నిల్చినాను
నా యెడఁద సంశయావిష్టమై యెఱుంగఁ
బడని యర్థమ్మా లైన నీ భావగతుల

పరమపదనాథు కొఱకు పార్వతియుఁ బోలె
నా కొఱకు యోగముద్ర నున్నావు నీవు

[లయోలా]

౧౦

నీ వధిష్ఠించు భద్రపీఠవిరాజ
మాన మాణిక్యకాంతులలోన బ్రమసి
నీ రుచిరరాజ్యపుంబొలిమేరలందు
తెన్ను గానక గ్రుడ్డినై తిరుగు నన్ను

నన్ను నీ చెంత జేర్చుకొన్నావు దేవి!

నీ వధిష్ఠించు భద్రపీఠవిరాజ
మాన మాణిక్యకాంతులు మలసి మలసి
విశ్వవీథుల ప్రణయముల్ వెల్లివిరియు

ఈ యమృతరాజ్యమున మన మిద్దఱమును
నీవు రాజ్ఞివి నేను నీ సేవకుఁడను

[లయోలా]

౧౧

అంతులేని యీ యాత్ర నిరంతరాయ
సాంత మయ్యేను నా జన్మ సఫల మయ్యె
ననుచు మూఫున ఫూజోపహారసమితి
దించుకొన్నాను నీ పాదదీ ప్తధరణి

పరవశత్వమ్మునన్ మేను మఱచియున్న
నాకు నీ యమృతాలింగనమ్ము లోని
ప్రథమసంస్పర్శ నెల్లవిశ్వాములు తోఁచె
నెన్నఁడును లేని యొక దివ్యదృష్టికలిగి

కలసిపోయిన యాత్మలు ఫులకరించు
నూతనపథమ్ములందు సంగీతమురళి
స్వాంతవీణాశ్రుతులఁ గల్పి పాడుకొందు
ఈ ఫలశ్రుతు లింక నె న్నెన్ని కలవో!

[లయోలా]

౧౨

నీవు నిండుకుండవు ప్రేమభావమందు
అమరులకునైన కొలువ శక్యముగాని
ప్రణయసూత్రమ్ము నీలోన బయలువెడలి
నా గళాంకిత మైనది నాఁడు నాఁడు

నీవు నిండుకుండవు ప్రేమభావమందు
మాటి మాటికి నావేశమగ్న మైన
హృదయమున నీదు పాట లూహించుకొనుచు
దిగ్దిగంతాంతరమ్ములు తిరిగి తిరిగి
చివర నా కట్టుకంబము చేరుచుందు

[లయోలా]

౧౩

తలిరుమెత్తని చిన్ని పాదములు మోపి
నా శిరస్సున ముద్రించినావు దేవి!
అమృతవల్లులు చిక్కు-జోరైన నీదు
కను మలుపులందు ననురాగవనధు లూగి

కృష్ణపాదచిహ్నాతఫణాగ్రేసముండు
కాళియుని రీతి నీ యంఘ్రికమలదీప్తి
లోన భాగ్యము! మెఱయుచున్నాను

ఈ బహిర్జీవనమ్మ్ల భరింపజాల
నన్ను నీలోన నైక్య మొన్మనర్చుకొమ్మ్ల

[లయోలా]

౧౪

దైవతపథాంతరమ్ములనీ విహార
మిటులు నా వంకకే ప్రసారించినావు

అల్పమర్త్యుడ నేను
సహస్రకోటి
దివిజగంగలు నాతల నవతరించి
నట్టు లయ్యెను నాదు భాగ్యమ్మ దేవి

ఇచట నా తోడి నీ యాట లెలమి మిగుల
భూతలస్వర్గనందనమ్ములు రచించు
కొనుట నాపని

[టయోలా]

౧౫

వినుచు నుందును విన్నది వినినియట్లు
కనుచు నుందును కన్నది కనినియట్లు
స్వప్నగాథలవలె ప్రపంచములరీతి
చిత్రములు దేవి! నా బహిశ్చేష్టితములు

సంతతమ్మ్మును విమలతేజఃప్రశాంత
మోహనమ్మ్మైన నీ ప్రేమమూర్తిలోన
అవ్యయానంద మధురరేఖాంచలములు
దిద్దుకొనుచుందు

[లయోలా]

౧౬

వత్సలాషాలమున నెలవంక గుఱుతు
కందళించి వికాసించి కళలుదేరి
తరుణశారదరాకాసుధాకరాచ్ఛ
బింబము లనంతములు లెక్కపెట్టు కొనెదు

ఈ యమర్త్యాచ్ఛచంద్రిక లెన్ని నాళ్లు
నా తనువు ముంచుకొను నన్ని నాళ్లు ఒక్క
యీ శర త్తేమి నాది సదాశివత్వ
పదవి

[వంగోల్]



122 (9)

(9)ಅಭಿ

౧౭

ఒక రొకరు చూచుకొనుచు పండుకొనినాము
మా పరస్పరాలోకనమార్గణములు
మా హృదయమూలజీవమర్మములు కలఁచి

ఎగసికొను సుళ్లలో వలయీకృతమ్ము
లంత కంతకు విరళీకృతమ్మ్ల లలలు
అమృతరసగర్భితములు మ మ్మావరించె

మా శరీరాంచలముల కంపములు పుట్టి
మా పెదవులందు చిరునవ్వు మాధురిల్లి
మా కొదవు పారవశ్యసంభ్రమమునందు
ఒక రొకరి నేత్రయుగళి మూసికొనినాము

[వంగోల్]

౧౮

నా వనము నీవు నా యూట నీవు నా వి
లాస కేళికా మోహనలక్ష్మి నీవు
నా యెలుఁగు నీవు నా చిఱునగవు నీవు

నా సరస్వతి నీవు నా చదువు నీవు
నా విపంచిక నీవు నా నవ్యమధుర
గీతి నీవు నా హృదయమ్మునరీతి నీవు

నా నిదుర నీవు నా కలలోన నీవు
నా నిదురలోని వచియింపరాని ప్రై న
ప్రవిమలానంద భావానుభవము నీవు

నా ప్రయాణమ్మ నీవు నా పథము నీవు
నా విడిది నీవు నా చేరు నగరు నీవు
నా పరము నీవు నా పరాత్పరము నీవు

[శైలులో]

౧౬

ఈ విలాసరాకాచంద్రుఁ డేమి లెక్క
వత్సలాదివ్యఫాలలావణ్యరేఖ
చివరవెలుఁగులు బో వీని జీవనమ్మ

ఓయి మన్మథ! యీ వసంతోదయావ
సరము చేయూఁతగా నీ ప్రశంసయేల

ఆగు మాగుము నాయంతరాంతరమున
నా ప్రణయరాశి శివమూర్తి నాట్యమాడు

[నెల్లూర్]

౨౦

ఈ పినాకిని పుట్టిన దెచటనో యె
ఱుంగఁజాలను మును నీ యపాంగవీక్ష
ణాధిరోహావరోహాస్మాలందు నిప్పుడు
తేటపడియెను దీని పుట్టిన తెరంగు

ఇదియు నీలోన పుట్టి నా హృదయవీథి
వాహినులు కట్టి నురుఁగులై బయలుప్రాఁకి
భువనములు చుట్టి సత్పథమ్మ్మలను ముట్టి
మిన్ను మన్నేకముగ మిఱుమిట్లు గొలుపు

[నెల్లూర్]

౨౧

తలిరుమెత్తని నీదు పాదములు గప్పి
నా పదమ్ములు చిన్ని నీ నవమృణాళ
సదృశకరములు మూసి హస్తములు నావి
అమృతపుష్పసుగంధి నీ యాస్యసుమము
మద్గళమ్మున నిశ్వాసమధువు లూదు
కొనఁగ నీ మూర్ధమును మూరుకొనుచు నేను

ఇట్లు బాహ్యప్రపంచవిస్మృతిని దేవి!
ఒదుగుకొని శయనించు నిన్ పొదువుకొని వి
లాససుందరదివ్యలీలఁ బదునాల్గు
భువనములు బొజ్జలోన నిముడ్చుకొన్న
బాలకృష్ణుని రీతి నే పవ్వళింతు

[నెల్లూర్]

12

చిత్రముగ నిద్ర వచ్చి మూసికొని పోవు
నా కనులలోన కను లుంచినావు దేవి!
అంతరమ్మున నప్పు డనంతకోటి
లోచనము లేక కాలమ్ములోన విచ్చె

ఊర్పుసలుపని నా ముక్కు లూది యూది
నీదు నిశ్వాసపవనమ్ము నించినావు
అంతరమ్మున నప్పు డనంతకోటి
జీవవాయుతరంగముల్ చెంగలించె

[వంగోల్]

13

ఈ యుదయభిక్ష పెట్టిన దెవరు నాకు
నా వన మెన్నెల్ల ప్రేమసౌందర్యకుసుమ
వాసనలతో నమర్త్యసౌభాగ్యసీమ

ఓ యతిథులార! రండు విచ్చేయుఁ డిచట
నా పరిణయదేవతాచరణముల జూడ
లరసికొనుచు వన మెన్నెల్ల తిరిగి తిరిగి
సేకరించిన యీ జీవలోకమధువు
లించు కాని కొంచెము విశ్రమించి పొండు

[నెల్లూర్]

31

మనకు మనలోన సిగ్గనుమాట లేదు

తేటలగు నవ్యయప్రేమతీర్థములు ప
రస్పరాత్మలలో నిద్దఱమును నొక్క-
రొకరి ప్రతిబింబములను చూచుకొను ముక్త
యోగులము లోననుండి పైకుబికి యుబికి
వచ్చు జన్మజన్మాంతరవాసనాత్మ
కములు చిఱునవ్వుదొంతరల్ గాక మనకు

మనకు మనలోన సిగ్గనుమాట లేదు

[నెల్లూర్]

మనము మేనత్తమేనమామల బలమ్మ్ల
ఒకరి నొక రెడబాయ కాడుకొను నాళ్ల
మన శరీరమ్మ్ల కభేదమును గ్రహించి
మనల పేరాడుకొన్నారు మనుజు లెల్ల

మనము ప్రణయమహాకావ్యమున నపూర్వ
నాయికానాయకుల మభిన్నమ్మ్లైన
మన మనోభావగీతమ్మ్లను పఠించి
పరవశము పో రసజ్ఞప్రపంచ మెల్ల

మనము మన శరీరమ్మ్లమాట మఱచి
మనసులను దాటి యూహ కందని విధాన
ఐక్య మైపోయి యేగుచున్నప్పు డచట
మన మెఱుంగని యెవ్వరో మనల నెఱుఁగు

[సెల్లూరు]

తీక్ష

ఇదియు నిష్కాలమేఘశారదవిభావ
రీపరిభావమ్మున నిర్మలప్రేమ మనది
ఆశ్వయుజశుక్లపక్షామృతాంశురేఖ
ఈ పరిణయమందె పూర్ణిభవించు మెల్ల

మంచు విరియించు మన కటాక్షాంచలమున
ఇవముకొని శైత్యమెక్కి కుంచించుకొనియె
ఆదిరసమూర్తి శివుని దేహార్ధ మట్లు
తెలితళుకు లొత్తు నీ శరద్దీర్ఘరాత్రి

తిక్క

ఈ తలిరుపాదములయచ్చు లెచటివే ర
సాతలుల్ పుల్క-రించు నా జాడలందు

ఈ యమృతహా స్తమూత్సక లెచటివే ప్ర
సాదమాధుర్య మొలయు నా స్పర్శలందు

ఈ మనోజ్ఞసాచిప్రసా రేక్షణమ్మ్ల
లెచటివే శారదజ్యోత్స్న లివతళించు

ఓ ప్రణయలోకవాసిని! సుప్రసన్న
దేవతామూ ర్తి! నిన్ను నర్థించు చుంటి
ఈ మహాప్రేమమంత్రనేతృత్వమధు ర
సార్ద్రివచనమ్మ్ల లెచటివే అనుపదమ్మ్ల
ఆ శ్రుతులయందు నా యంతరాత్మ కరగు

ఓ ప్రణయలోకవాసిని!

తీరా

నీ ప్రణయలీల లతి విచిత్రములు దేవి!

ఎందుకో నాకు తెలియరా కెట్టి నెండ
కాయుదువు నీ కటాక్షవీక్షణములందు
చెమ్మ యంతయు నిగిరిపో సొమ్మసిలిన
పొలము పోలిక నెట్టెలువోదు నేను

కండనిప్పుల పడమటి కొండగాలి
చిరుతనిట్టూర్పులో విదల్చెదవు పైన
నేల సదమదమై రేగు ధూళిలోని
ఒక యణువురీతి సుడిగొను చుందు నేను

కురియుదువు వాన నీలాంబుధరము లొరయు
నీదు బొమముడులందు నే నిముసమందొ
చినుకు చినుకున నాని మెత్తన భజ్జించి
పుడమిమాదిరిగా గగుర్పొడుతు నేను

మంచు విరియించెదవు సుధామధురహాస
చంద్రికాస్వచ్ఛశీతలచ్ఛాయ లందు
పాలవెన్నెల వరిపైరు పగిది నేను
ముగ్ధపరవశభావముల్ మురిపింతు

[నెల్లూర్]

నా వియోగమ్ము చిత్ర మైనది సఖుండ!

నాదు దేశాంతరప్రయాణమ్ము లందు
తొలకరించు నవాషాఢజలదమాల
ప్రణయినీలోచనాంతలావణ్యరేఖ
పాదుకొని లో — వియోగమ్ము లేదు నాకు

మరలి స్వగృహాగతుఁడను మన్మందిరాగ్ర
భాగమున నాదు రాకకై బయలుచూచు
గేహలక్ష్మీకృశీభూత దేహవల్లి
గాలి సోఁకి నా లో వియోగమ్ము రేఁగు

ఏకశయ్యాంతరులము మా యిద్దఱమును
కలసికొన్న నిశార్ధభాగమ్మునందు
పొలయలుక వచ్చి మా మధ్య కలఁత పుట్టి
నా వియోగాగ్ని కప్పు డంతమ్ము లేదు

30

'బావ' యను మాట ప్రేమప్రపంచమునకు
నీవు పెట్టినపేరు నా భావమందు
పద్యములు తోఁచి అక్షరప్రాభవమున
బయలువెడలుటలో శ్రమపడుదు నేను

ఒక మొలకనవ్వు నన్ను నీవు కరగింప
నేగిచినది రసజ్ఞతాస్ఫోరకములు
చుంబనము లంచు ఆలింగనంబు లంచు
ప్రతిపదమ్మ్మును అలజడి పడుదు నేను

చిత్రములు :

పుట 9

గానమున పేరు వడసిన కన్నెపిక ము

పుట 21

నీకు హారతియ్యాయఁ గాంక్షించి.....

పుట 87

నా హృదయవీణ తంత్రులు నద్ధమైన.....

పుట 122

వత్సలాఫాలమున నెలవంక గురుతు

చిత్రకారులు :

శ్రీ అడివి బాపిరాజుగారు

శ్రీ అనిశెట్టి సుబ్బారావుగారు

140

Check List

Book Number	SUMRA 254	Date	20/8/22
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI, 4, 7, 20(a), 138, 139, 8(i)(a), 122(b), 136.		
Missing Pages	NO		
Prepared By		Cutting By	
Scanned By		Pages	157